
TELTEL/2021/81079
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
ఎడిటర్ : అనిల్ కుమార్
CIRCULATED FROM TELANGANA AND ANDRAPRADESH
గురువారం ఏప్రిల్ 25,2024
హైదరాబాద్
CIRCULATED FROM TELANGANA AND ANDRAPRADESH




## ఉజ్జయిని మహంకాళి ఆలయంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక పూజలు



2

## ప్రధాని మోదీ తెలంగాణ పర్యటన ఖరారు



**అక్షరవిజేత, తెలంగాణస్టేట్ బ్యూరో :**
హైదరాబాద్: లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రధాని నరేంద్రమోదీ తెలంగాణలో పర్యటించనున్నారు. ఈ నెల 30, మే 3, 4 తేదీల్లో ఆయన పర్యటించనున్నట్లు భాజపా వర్గాలు తెలిపాయి. 30న అందోల్ నియోజకవర్గంలో ఏర్పాటు చేసే సభకు ప్రధాని హాజరు కానున్నారు. అదే రోజు సాయంత్రం శేరిలింగంపల్లిలో ఐటీ ఉద్యోగులతో సమావేశమవుతారు. మే 3న వరంగల్ లోక్‌సభ పరిధిలో నిర్వహించే సభలో పాల్గొంటారు. అదేరోజు భువనగిరి, నల్గొండ నియోజకవర్గాల పరిధిలో ఏర్పాటు చేసే సభలకు హాజరవుతారు. మే 4న నారాయణపేట, వికారాబాద్ జిల్లాల్లో నిర్వహించే సభల్లో ప్రధాని పాల్గొంటారు.

# బీఆర్ఎస్ 8 సీట్లు గెల్చుకుంటే మంత్రి పదవికి రాజీనామా చేస్తా




**అక్షరవిజేత, తెలంగాణస్టేట్ బ్యూరో :**
లోక్ సభ ఎన్నికల్లో 8 నుంచి 12 సీట్లను గెల్చుకుంటామని బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ మంగళవారం ఓ టీవీ ఇంటర్వ్యూలో చెప్పారు. దీనిపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్పందిస్తూ.. మాజీ సీఎంకు సవాల్ విసిరారు. బీఆర్ఎస్ కనుక 8 ఎంపీ సీట్లను గెల్చుకుంటే తన మంత్రి పదవికి రాజీనామా చేస్తానని ఛాలెంజ్ చేశారు. ఈమేరకు బుధవారం మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ కేసీఆర్ వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చారు. ఈ లోక్ సభ ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు మరోసారి కాంగ్రెస్ కే పట్టం కట్టబోతున్నారని స్పష్టం చేశారు. తెలంగాణలోని 17 ఎంపీ సీట్లలో కాంగ్రెస్ పార్టీ 12 సీట్లను గెలుచుకుంటుంద ని ధీమా వ్యక్తం చేశారు.కాంగ్రెస్ ఎమ్మెల్యేలు 25 మంది తనతో టచ్ లో ఉన్నారని, బీఆర్ఎస్ లోకి వచ్చేస్తామని అంటే తానే వద్దన్నానని కేసీఆర్ ఇటీవల చేసిన వ్యాఖ్యలపై నా కోమటిరెడ్డి స్పందించారు. మిగతా 2పేజీలో

## పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థులకు పార్టీ బీ-ఫాంలు



**అక్షరవిజేత, తెలంగాణస్టేట్ బ్యూరో**
పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థులకు పార్టీ బీ-ఫాంలు అందించింది. మంగళవారం గాంధీభవన్‌లో జరిగిన కార్యక్రమంలో ఏఐసీసీ కార్యదర్శి రోహిత్‌చౌధరి, సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాలరావు, పీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేశ్‌కుమార్‌గౌడ్, సీనియర్ ఉపాధ్యక్షుడు జి.నిరంజన్‌ల చేతుల మీదుగా బీ-ఫాంలు పంపిణీ చేశారు. చామల కిరణ్‌కుమార్‌రెడ్డి(భువనగిరి), దానం నాగేందర్(సికింద్రాబాద్), నీలం మధు ముదిరాజ్(మెదక్)లు స్వయంగా వచ్చి బీ-ఫాంలు అందుకున్నారు. మిగతా అభ్యర్థుల తరఫున వారి ప్రతినిధులు వచ్చి తీసుకున్నారు. పీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడు జగ్గారెడ్డి, సీనియర్ ఉపాధ్యక్షుడు టి.కుమార్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

## భారాస అధినేత కేసీఆర్ కాన్వాయ్‌లో ప్రమాదం



**అక్షరవిజేత, తెలంగాణస్టేట్ బ్యూరో**
నల్గొండ జిల్లా వేములపల్లి వద్ద భారాస అధినేత కేసీఆర్ కాన్వాయ్‌లో ప్రమాదం జరిగింది. ఒకదానికొకటి ఢీకొనడంతో కాన్వాయ్‌లోని ఎనిమిది వాహనాలు దెబ్బతిన్నాయి. భారాస నేతలకు ప్రమాదం తప్పడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ముందు వెళ్తున్న కారు డ్రైవర్ సడెన్ బ్రేక్ వేయడమే ప్రమాదానికి కారణమని తెలుస్తోంది.బస్సు యాత్ర, రోడ్ షోల ద్వారా లోక్‌సభ ఎన్నికల ప్రచారాన్ని కేసీఆర్ ఉద్ధృతం చేశారు. ఇవాళ మిర్యాలగూడ నుంచి ప్రారంభమైన గులాబీ దళపతి యాత్ర వచ్చే నెల పదో తేదీన సిద్దిపేటతో ముగియనుంది. బస్సు యాత్ర, రోడ్ షోల ద్వారా లోక్‌సభ ఎన్నికల ప్రచారాన్ని కేసీఆర్ ఉద్ధృతం చేశారు. ఇవాళ మిర్యాలగూడ నుంచి ప్రారంభమైన గులాబీ దళపతి యాత్ర వచ్చే నెల పదో తేదీన సిద్దిపేటతో ముగియను ంది. ఈ యాత్ర ద్వారా ఉదయం పూట 12 లోక్‌సభ నియోజకవర్గాల్లో పర్యటించి క్షేత్రస్థాయిలో రైతుల కష్టాలు తెలుసుకోనున్నారు. సాయంత్రం రోడ్ షో ద్వారా ముఖ్యమైన ప్రాంతాల్లో ప్రసంగించనున్నారు.ఈ యాత్ర ద్వారా ఉదయం పూట 12 లోక్‌సభ నియోజకవర్గాల్లో పర్యటించి క్షేత్రస్థాయిలో రైతుల కష్టాలు తెలుసుకోను న్నారు. సాయంత్రం రోడ్ షో ద్వారా ముఖ్యమైన ప్రాంతాల్లో ప్రసంగించనున్నారు.

## కేసీఆర్‌ను నమ్మితే పద్మారావు మునిగినట్టే: సీఎం రేవంత్



**అక్షరవిజేత, తెలంగాణస్టేట్ బ్యూరో :**
సికింద్రాబాద్ ఎంపీ స్థానంలో కాంగ్రెస్ పార్టీ గెలవబోతోందని.. కేంద్రంలోనూ తమ ప్రభుత్వమే రాబోతుందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. సికింద్రాబాద్‌లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొని మాట్లాడారు."ఆనాడు దత్తాత్రేయని ఓడించి.. అంజన్‌కుమార్ యాదవ్ సికింద్రాబాద్‌లో మూడు రంగుల జెండా ఎగరేశారు.అప్పుడు కేంద్రంలో సోనియమ్మ నాయకత్వంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. మళ్లీ 20 ఏళ్ల తర్వాత ఆనాటి రోజులను పునరావృతం చేయడానికి దానం నాగేందర్ 3 రంగుల జెండాఎగరేయబోతున్నారు. దానం గెలిచి కేంద్ర ప్రభుత్వంలో కీలక బాధ్యత నిర్వహించబోతు న్నారు. భాజపా నాయకులు గెలిచి కేంద్ర మంత్రులు అయినా హైదంాబాద్‌కు చేసిందేమిటి? వరదలు వచ్చి హైదరాబాద్ అతలాకుతలమైతే కేంద్రమంత్రిగా ఉన్న కిషన్‌రెడ్డి నగరానికి చిల్లిగవ్వ తేలేదు. జంట నగరాల్లో మెట్రో రైలు రావడానికి కాంగ్రెస్సే కారణం. మిగతా 2పేజీలో

## ప్రమాదవశాత్తు పేలిన ఏకే 47.. సీఆర్‌పీఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ మృతి



**అక్షరవిజేత, తెలంగాణస్టేట్ బ్యూరో**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం పూసుగుప్పలోని 81వ బెటాలియన్‌లో చోటు చేసుకుంది. సమీపంలోని అడవిలో కూంబింగ్‌కు శేషగిరిరావు వెళ్లారు. తిరిగి వస్తున్నప్పుడు కిందపడిపోయారు. ఈ క్రమంలో ఆయన వద్ద ఉన్న ఏకే 47 తుపాకీ పేలి ఛాతీ కింది భాగంగాలో తూటా దిగింది. మిగతా 2పేజీలో

# ఆలూ లేదు .. చూలూ లేదు .. అప్పుడే మంత్రి పదవి!

**అక్షరవిజేత, తెలంగాణస్టేట్ బ్యూరో**
కోమటిరెడ్డి కుటుంబం ఎంపీ టికెట్ ఆశించగా వారిని కాదని తన సన్నిహితుడు చామలకు టికెట్ ఇప్పించుకున్నాడు రేవంత్ కాంగ్రెస్ పార్టీలో పదువులు రావాలంటే అధిష్టానం ఆశీస్సులు ఉండాలి. వాళ్లు ఎవరికి హామీ ఇస్తారో ? ఎవరికి టికెట్లు ఖరారు చేస్తారో ? దాని వెనక ఎవరి హస్తం ఉంటుందో ఏడు దశాబ్దాలు దాటినా ఏ కాంగ్రెస్ నేతకు అర్థం కాని పరిస్థితి. సీల్డ్ కవర్ రాజకీయాలకు కాంగ్రెస్ పార్టీ పెట్టింది పేరు. అయితే ఆరేళ్ల క్రితం కాంగ్రెస్ పార్టీలో అడుగుపెట్టి అనూహ్యంగా ముఖ్యమంత్రి అయిన రేవంత్ రెడ్డి మహబూబ్ నగర్ లో ఎంపీగా వంశీచంద్ రెడ్డిని గెలిపిస్తే ముదిరాజ్ ఎమ్మెల్యే శ్రీహరిని, భువనగిరి నుండి చామల కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపిస్తే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవులు గ్యారంటీ అని ప్రకటించారు. కోమటిరెడ్డి కుటుంబం ఎంపీ టికెట్ ఆశించగా వారిని కాదని తన సన్నిహితుడు చామలకు టికెట్ ఇప్పించుకున్నాడు రేవంత్. ఈ నేపథ్యంలో తన మీద గుర్రుగా ఉన్న రాజగోపాల్ రెడ్డి ఇంటికి వెళ్లి సమీక్ష నిర్వహించి చామలను గెలిపిస్తే మంత్రి పదవి గ్యారంటీ అని హామీ ఇచ్చాడు. కానీ రాజగోపాల్ రెడ్డి మాత్రం తనకు



పదవి కావాలంటే అడుక్కోనని, లాక్కుంటాను అంటూ పోకిరి సినిమాలో ప్రకాష్ రాజ్ మాదిరిగా డైలాగులు విసురుతున్నాడు. ఇక పాలమూరు పర్యటనలో ముదిరాజ్ ఎమ్మెల్యేకు మంత్రి పదవి మిగతా 2పేజీలో

## సంపద పంచుతారంటూ మోదీ ఆరోపణలు.. రాహుల్ క్లారిటీ



మొదటిపేజీ తరువాయి

అక్షరవిజేత, తెలంగాణ స్టేట్ బ్యూరో

లోక్‌సభ ఎన్నికల కోసం కాంగ్రెస్ (%జశీఅస్త్రతీవం౦%) ప్రకటించిన మేనిఫెస్టోలో 'దేశవ్యాప్తంగా సామాజిక-ఆర్థిక సర్వే' హామీ రాజకీయంగా తీవ్ర దుమారం రేపింది. ప్రజల వద్ద ఉన్న బంగారంతో సహా సంపద మొత్తం సర్వే చేసి అందరికీ సమానంగా 'పునఃపంపిణీ' చేస్తామని కాంగ్రెస్ చెబుతోందంటూ ప్రధాని మోదీ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. దీంతో ఈ అంశం తీవ్ర వివాదాస్పదమైంది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీదీనిపై స్పందిస్తూ తమ హామీపై క్లారిటీ ఇచ్చే ప్రయత్నం చేశారు.దిల్లీలో జరిగిన పార్టీ సామాజిక న్యాయ సమ్మేళన్ కార్యక్రమంలో రాహుల్ ఈ వివాదాన్ని ప్రస్తావించారు. "ఈ సర్వే అనంతరం చర్యలు తీసుకుంటామని మేం చెప్పలేదు. కేవలం ఈ దేశంలో ఎంతమందికి అన్యాయం జరిగిందనేదాన్ని తెలుసుకునేందుకే సర్వే చేస్తామని అంటున్నాం. అన్యాయం గురించి నేను మాట్లాడగానే ప్రధాని మోదీ ఎలా స్పందించారో చూడండి. దేశాన్ని విభజించేందుకు ప్రయత్నిస్తున్నామంటూ మాపై నిందలు వేస్తున్నారు. కానీ ఈ సర్వేతో అసలు సమస్య ఏంటో, ఎక్కడుందో అర్థమవుతుంది. దేశభక్తులం అని చెప్పుకొనేవారు.. సామాజిక-ఆర్థిక సర్వేతో కూడిన కులగణనకు భయపడుతున్నారు" అని రాహుల్ దుయ్యబట్టారు.

**'సంపద స్వాధీనం'పై శామ్ పిట్రోడా వ్యాఖ్యలు.. మరోసారి వివాదంలో కాంగ్రెస్**

కులగణనను ఏ శక్తీ ఆపలేదని, వచ్చే ఎన్నికల్లో తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే తమ తొలి నిర్ణయం దీని మీదే ఉంటుందని చెప్పారు. ఈ దేశంలో అన్యాయానికి గురైన 90శాతం మందికి న్యాయం కల్పించడమే తమ జీవిత ధ్యేయమని తెలిపారు.

మోదీ స్నేహితుల రూ.16 లక్షల కోట్ల రుణాలు మాఫీ..

ప్రధాని మోదీపై రాహుల్ మరోసారి విమర్శలు గుప్పించారు. ప్రధాని తన బిలియనీర్ స్నేహితులు తీసుకున్న రూ.16లక్షల కోట్ల రుణాలను మాఫీ చేశారని ఆరోపించారు. దేశం ఎప్పటికీ ఆయనను క్షమించదని అన్నారు. "రూ.16లక్షల కోట్లు.. ఈ డబ్బుతో 16 కోట్ల మంది యువతకు ఏడాదికి లక్ష జీతంతో ఉద్యోగాలు ఇవ్వొచ్చు. 16 కోట్ల మంది మహిళలకు ఏడాదికి రూ.లక్ష ఇస్తే వారి జీవితాలు మారిపోయేవి. ఇదే రుణమాఫీ రైతులకు చేస్తే ఎన్నో ఆత్మహత్యలను అరికట్టేవాళ్లం. ఈ డబ్బుతో దేశం మొత్తానికి 20 ఏళ్ల పాటు రూ.400లకే గ్యాస్ సిలిండర్ ఇవ్వొచ్చు. దేశ పౌరుల బాధలు తీర్చడానికి బదులు.. ప్రధాని తమ స్నేహితులకు లాభం చేకూర్చారు" అని రాహుల్ మండిపడ్డారు.

## కేసీఆర్‌కు తప్పిన ప్రమాదం... కాన్వాయ్‌లోని 10 వాహనాలు ఒకదానికొకటి ఢీ




నల్గొండ జిల్లాలోని వేములపల్లి శివారులో ఒకదానికొకటి ఢీకొన్న కార్లుదెబ్బతిన్న ఎనిమిది నుంచి పది వాహనాలు ఎవరికీ ప్రమాదం జరగకపోవడంతో ఊపిరిపీల్చుకున్న నాయకులుబీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ప్రమాదం తప్పింది. నల్గొండ జిల్లా వేములపల్లి శివారులో కేసీఆర్ కాన్వాయ్ ప్రమాదానికి గురైంది. ఆయన వాహనంలోని ఎనిమిది నుంచి పది వాహనాలు ప్రమాదానికి గురయ్యాయి. వాహనాలు ఒకదానికొకటి ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది.లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా బస్సు యాత్ర చేస్తోన్న కేసీఆర్ మిర్యాలగూడకు బయలుదేరారు. ఈ సమయంలో వేములపల్లి వద్ద ప్రమాదం జరిగింది. దాదాపు అన్ని కార్ల బ్యానెట్లు దెబ్బతిన్నాయి. ఓ వాహనం డ్రైవర్ సడన్ బ్రేక్ వేయడంతో ఒకదానికొకటి ఢీకొన్నట్లుగా ప్రాథమికంగా తెలుస్తోంది. అయితే ఎవరికీ ఏమీ కాకపోవడంతో అందరూ ఊపిరిపీల్చుకున్నారు.

## ఆలూ లేదు .. చూలూ లేదు .. అప్పుడే మంత్రి పదవి!

మొదటిపేజీ తరువాయి

అక్షరవిజేత, తెలంగాణ స్టేట్ బ్యూరో

ఓసీలకు మాత్రం అధిష్టానం పిలిచి మంత్రి పదవులు ఇస్తుంది. బీసీలకు మాత్రం కండీషన్లు పెట్టి పదవులు ఇస్తారా ? ఇదేం రాజకీయం అంటూ విమర్శలు వస్తున్నాయి. 'నోటా'కు ఎక్కువ ఓట్లు వస్తే విజేత ఎవరో తెలుసా ? ఇక ఈ విషయం ఇలా ఉంటే నిజామాబాద్ ఎంపీగా జీవన్ రెడ్డిని గెలిపిస్తే కేంద్రంలో ఏర్పడబోయే కాంగ్రెస్ ప్రభుత్వంలో జీవన్ రెడ్డి కేంద్ర వ్యవసాయ మంత్రిగా చేసే బాధ్యత నాది అని రేవంత్ రెడ్డి ప్రకటించడం చర్చానీయాంశంగా మారింది. ఆలూ లేదు .. చూలు లేదు .. కొడుకు పేరు సోమలింగం అన్నట్లు ఎన్నికలలో గెలుపు కోసం రేవంత్ రెడ్డి చేస్తున్న ప్రకటనలు ఆశ్చర్యంగా ఉన్నాయని రాజకీయ పరిశీలకులు అంటున్నారు. కాంగ్రెస్ పార్టీలో అధిష్టానం ఆశీస్సులు లేనిది పదవులు రావడం అసాధ్యం. అక్కడ ఎవరి ఆశీస్సులు ఎవరికి ఉంటాయో ? ఎవరికీ తెలియదు. ఖమ్మం, కరీంనగర్ లోక్ సభ అభ్యర్థుల ఖరారు అంశాన్నే ఎటూ తేల్చలేక అధిష్టానానికి వదిలేసిన రేవంత్ రెడ్డి మంత్రి పదవులకు హామీలు ఇవ్వడం చూసి కాంగ్రెస్ వర్గాలు నవ్వుకుంటున్నాయి. కాంగ్రెస్ సీనియర్లే రేవంత్ మాట వినరు. ఇక అధిష్టానం ఏం వింటుంది అన్న గుసగుసలు వినిపిస్తున్నాయి.

## బీఆర్ఎస్ 8 సీట్లు గెల్చుకుంటే మంత్రి పదవికి రాజీనామా చేస్తా: కోమటిరెడ్డి ఛాలెంజ్

మొదటిపేజీ తరువాయి

అక్షరవిజేత, తెలంగాణ స్టేట్ బ్యూరో

తమతో టచ్ లో ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేల పేర్లు తాము వెల్లడిస్తామని, కేసీఆర్ తో టచ్ లో ఉన్న కాంగ్రెస్ ఎమ్మెల్యేల పేర్లు ఆయన చెప్పాలని సవాల్ విసిరారు. కాంగ్రెస్ లో చేరేందుకు ప్రయత్నిస్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేల పేర్లు వెల్లడించేందుకు తాను సిద్ధమని చెప్పారు. అర్భకులం కాదు.. అర్జునులమై పోరాడి రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించామని కోమటిరెడ్డి వెంకట రెడ్డి వివరించారు.

## కేసీఆర్‌ను నమ్మితే పద్మారావు మునిగినట్టే: సీఎం రేవంత్

మొదటిపేజీ తరువాయి

అక్షరవిజేత, తెలంగాణ స్టేట్ బ్యూరో

భారాస అభ్యర్థి పద్మారావు మంచోడే కానీ.. కేసీఆర్‌ను నమ్ముకుంటే ఆయన మునిగినట్టే. అతని పరువు తీయడానికే సికింద్రాబాద్ అభ్యర్థిగా నిలబెట్టారు. పద్మారావు నామినేషన్‌కు కేటీఆర్, కేసీఆర్ ఎందుకు రాలేదు? ఆయనకు వాళ్లు మద్దతు ఇవ్వడంలేదు. సికింద్రాబాద్ టికెట్‌ను భాజపాకు తాకట్టు పెట్టారు. ఇందిరమ్మ రాజ్యంలో పేదలకు న్యాయం చేసే బాధ్యత మాది. నగరానికి కృష్ణా, గోదావరి జలాలు తెచ్చింది ఎవరో చర్చ పెడదాం.. ఇందుకు కేటీఆర్ సిద్ధమా? భారాసకు ఓటు వేస్తే మూసీలో వేసినట్లే. హైదరాబాద్‌ను అభివృద్ధి చేసిన ఘనత కాంగ్రెస్‌దే. మత సామరస్యాన్ని కాపాడింది మా పార్టీ. దేవుడు గుడిలో ఉండాలి.. భక్తి గుండెల్లో ఉండాలి. దేవుడిని ప్రధాని మోదీ బజారులోకి తీసుకొచ్చారు. మత చిచ్చుపెట్టి ఎన్నికల్లో నెగ్గాలని భాజపా చూస్తోంది" అని రేవంత్‌రెడ్డి విమర్శించారు.

## లోక్‌సభ ఎన్నికలు.. ప్రధాని మోదీ తెలంగాణ పర్యటన ఖరారు

### ఈ నెల 30, మే 3, 4 తేదీల్లో తెలంగాణలో ప్రధాని నరేంద్ర మోదీ పర్యటించనున్నారు.

మొదటిపేజీ తరువాయి

అక్షరవిజేత, తెలంగాణ స్టేట్ బ్యూరో

లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రధాని నరేంద్రమోదీ తెలంగాణలో పర్యటించనున్నారు. ఈ నెల 30, మే 3, 4 తేదీల్లో ఆయన పర్యటించనున్నట్లు భాజపా వర్గాలు తెలిపాయి. 30న అందోల్ నియోజకవర్గంలో ఏర్పాటు చేసే సభకు ప్రధాని హాజరు కానున్నారు. అదే రోజు సాయంత్రం శేరిలింగంపల్లిలో ఐటీ ఉద్యోగులతో సమావేశమవుతారు. మే 3న వరంగల్ లోక్‌సభ పరిధిలో నిర్వహించే సభలో పాల్గొంటారు. అదేరోజు భువనగిరి, నల్గొండ నియోజకవర్గాల పరిధిలో ఏర్పాటు చేసే సభలకు హాజరవుతారు. మే 4న నారాయణపేట, వికారాబాద్ జిల్లాల్లో నిర్వహించే సభల్లో ప్రధాని పాల్గొంటారు.

## ప్రమాదవశాత్తు పేలిన ఏకే 47.. సీఆర్‌పీఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ మృతి

మొదటిపేజీ తరువాయి

అక్షరవిజేత, తెలంగాణ స్టేట్ బ్యూరో

ప్రమాదవశాత్తు తుపాకీ పేలడంతో సీఆర్‌పీఎఫ్‌కు చెందిన అసిస్టెంట్ కమాండెంట్ శేషగిరిరావు మృతిచెందారు. ఈ ఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం పూసుగుప్పలోని 81వ బెటాలియన్‌లో చోటు చేసుకుంది. సమీపంలోని అడవిలో కూంబింగ్‌కు శేషగిరిరావు వెళ్లారు. తిరిగి వస్తున్నప్పుడు కిందపడిపోయారు. ఈ క్రమంలో ఆయన వద్ద ఉన్న ఏకే 47 తుపాకీ పేలి ఛాతీ కింది భాగంగాలో తూటా దిగింది. అపస్మారక స్థితికి చేరుకున్న శేషగిరిని మిగిలిన జవాన్లు బేస్ క్యాంప్ వద్దకు తీసుకొచ్చారు. అక్కడి నుంచి 73 కి.మీ దూరంలోని భద్రాచలం ఏరియా ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో ఆయన మృతిచెందారు. శేషగిరి ఏపీలోని అనంతపురం జిల్లా వాసిగా తెలిసింది. అపస్మారక స్థితికి చేరుకున్న శేషగిరిని మిగిలిన జవాన్లు బేస్ క్యాంప్ వద్దకు తీసుకొచ్చారు. అక్కడి నుంచి 73 కి.మీ దూరంలోని భద్రాచలం ఏరియా ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో ఆయన మృతిచెందారు. శేషగిరి ఏపీలోని అనంతపురం జిల్లా వాసిగా తెలిసింది.

## రుణమాఫీ అమలుపై రేవంత్ సవాల్‌ను స్వీకరిస్తున్నా: హరీశ్‌రావు



మొదటిపేజీ తరువాయి

అక్షరవిజేత, తెలంగాణ స్టేట్ బ్యూరో

రుణమాఫీ అంశంపై సీఎం రేవంత్‌రెడ్డి చేసిన సవాల్‌ను తాను స్వీకరిస్తున్నట్లు భారాస నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు తెలిపారు. అన్ని గ్యారంటీలతో పాటు రుణమాఫీ హామీని ఆగస్టు 15లోపు నెరవేరుస్తానని సీఎం ప్రమాణం చేయాలని ఆయన సవాల్ విసిరారు.

రుణమాఫీ అంశంపై సీఎం రేవంత్‌రెడ్డి చేసిన సవాల్‌ను తాను స్వీకరిస్తున్నట్లు భారాస నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు తెలిపారు. అన్ని గ్యారంటీలతో పాటు రుణమాఫీ హామీని ఆగస్టు 15లోపు నెరవేరుస్తానని సీఎం ప్రమాణం చేయాలని ఆయన సవాల్ విసిరారు. సంగారెడ్డిలో నిర్వహించిన మీడియా సమావేశంలో హరీశ్ మాట్లాడారు.

"సీఎం సవాల్‌ను స్వీకరిస్తున్నా. ఇచ్చిన హామీలను అధికార పార్టీ నెరవేర్చేలా చేసే బాధ్యత ప్రతిపక్షంగా మాపై ఉంది. శుక్రవారం అసెంబ్లీ ఎదుట ఉన్న అమరవీరుల స్తూపం వద్దకు నేను వస్తా. సీఎం రేవంత్ కూడా అక్కడికి వచ్చి ఆగస్టు 15లోపు రుణమాఫీ హామీని పూర్తిగా అమలు చేస్తానని ప్రమాణం చేయాలి. హామీని నిలబెట్టుకుంటే నేను ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తా. మళ్లీ ఉప ఎన్నికలోనూ పోటీ చేయను. మాఫీ చేయకపోతే సీఎం పదవికి రేవంత్ రాజీనామా చేస్తారా? నాకు పదవి కంటే తెలంగాణ ప్రజల సంక్షేమమే ముఖ్యం. ఆరు గ్యారంటీలను డిసెంబర్ 9న అమలు చేస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ.. ఆ మాట తప్పింది. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చమంటే పార్టీ రద్దు చేసుకుంటారా అని తొండి మాటలు మాట్లాడుతున్నారు. అధికారంలోకి వచ్చి 120 రోజులైంది.. మీ గ్యారంటీలు ఏమయ్యాయి?మహాలక్ష్మి పథకంలో మహిళలకు రూ.2500, రైతులకు రూ.15,000, నిరుద్యోగులకు భృతి ఎందుకు ఇవ్వలేదు?భారాస అంటే కాంగ్రెస్‌కు ఎందుకంత భయం?" అని హరీశ్‌రావు ప్రశ్నించారు.

## సుప్రీం సీరియస్.. మరోసారి పతంజలి బహిరంగ క్షమాపణలు

మొదటిపేజీ తరువాయి

అక్షరవిజేత, తెలంగాణ స్టేట్ బ్యూరో

ప్రజలను తప్పుదారి పట్టించే ప్రకటనల కేసులో పతంజలి ఆయుర్వేద సంస్థ వ్యవస్థాపకులు రాందేవ్ బాబా, ఆ సంస్థ ఎండీ ఆచార్య బాలకృష్ణ బుధవారం మరోసారి వార్తా పత్రికల్లో బహిరంగ క్షమాపణలు తెలియజేశారు. వీరు ఇలా పేపర్లలో క్షమాపణ ప్రకటన ఇవ్వడం రెండు రోజుల్లో ఇది రెండోసారి. సైజు విషయంలో సుప్రీంకోర్టు అసంతృప్తి వ్యక్తం చేసిన నేపథ్యంలో క్రితం రోజుతో పోలిస్తే మరింత పెద్ద పరిమాణంలో క్షమాపణల ప్రకటనలు ఇచ్చింది.తప్పుదోవ పట్టించే ప్రకటనలకు సంబంధించిన కోర్టు ధిక్కరణ కేసులో బేషరతుగా బహిరంగ క్షమాపణలు చెబుతూ వార్తా పత్రికల్లో ప్రకటనలు ఇచ్చామని పతంజలి గ్రూప్ నిన్న సుప్రీంకోర్టుకు తెలిపింది. ఆ కంపెనీ తరఫున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ వాదనలు వినిపిస్తూ దేశవ్యాప్తంగా 67 పత్రికల్లో ఆ ప్రకటనలు ఇచ్చామని తెలిపారు. దీనిపై ధర్మాసనం స్పందిస్తూ.. "క్షమాపణలను ప్రముఖంగా ప్రచురించారా? గతంలో మీ ఉత్పత్తుల ప్రకటనలో ఉపయోగించిన ఫాంట్ సైజునే వాడారా? అంతే పరిమాణంలో క్షమాపణలను ప్రచురించారా?' అని ప్రశ్నించారు. దీంతో బహిరంగ క్షమాపణలను పెద్ద సైజులో మరోసారి ప్రచురిస్తామని రోహత్గీ విన్నవించారు. ఈ నేపథ్యంలోనే నేడు మరోసారి వార్తాపత్రికల్లో క్షమాపణలు తెలియజేశారు.

**ప్రజావంచనకు అవకాశం ఇవ్వొద్దు**

ఈ కేసులో తదుపరి విచారణను ధర్మాసనం ఏప్రిల్ 30వ తేదీకి వాయిదా వేసింది. పతంజలి కోర్టు ధిక్కార అంశాన్నీ అప్పుడే విచారిస్తామని పేర్కొంది. పత్రికల్లో వచ్చిన బహిరంగ క్షమాపణల ప్రకటనల వివరాలను రెండు రోజుల్లోగా కోర్టుకు సమర్పించాలని, వాటి ప్రతులనూ పిటిషనర్లకు అందజేయాలని ఆదేశించింది.ఆధునిక వైద్యవిధానాలపై తప్పుడు ప్రచారం చేస్తున్నారంటూ పతంజలి )పై ఇండియన్ మెడికల్ అసోసియేషన్ లో పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. దీనిపై విచారణ జరిపిన న్యాయస్థానం గతేడాది నవంబర్‌లో ఆ సంస్థను మందలించింది. దీంతో ఎలాంటి ఉల్లంఘనలూ జరగవంటూ అప్పట్లో సంస్థ తరఫున న్యాయవాది కోర్టుకు హామీ ఇచ్చారు. కానీ, వాటిని ఉల్లంఘించడంతో కోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. దీనిపై ఇప్పటికే రామ్‌దేవ్ బాబా, బాలకృష్ణ పలుమార్లు కోర్టుకు బేషరతు క్షమాపణలు చెప్పారు. కోర్టు వాటిని అంగీకరించకపోగా.. చర్యలకు సిద్ధంగా ఉండాలని తెలిపింది.

అక్షర విజేత NEWS

SUBSCRIBE ENABLE NOTIFICATION

విజేత

గురువారం ఏప్రిల్ 25,2024

హైదరాబాద్

# మేడే ఉత్సవాలకు కార్మికులంతా కదిలి రావాలి



అక్షరవిజేత మంథని ప్రతినిధి :-
మే 1న కార్మిక దినోత్సవం పురస్కరించుకొని నిర్వహించే మేడే ఉత్సవాలకు మంథని నియోజకవర్గ పరిధిలోని కార్మికులంతా కదిలి రావాలని గౌతమి కార్మిక సంఘం వ్యవస్థాపకులు కొండేల మారుతి కోరారు. బుధవారం మంథని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కార్మికుల సమస్యలు పరిష్కరించుకునేందుకు ఐక్యమత్యంగా ముందుకు రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన పేర్కొన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నప్పటికీ వాటి పట్ల కార్మికులకు అవగాహన లేకపోవడంతో అవి దరి చేరడం లేదని ఆయన పేర్కొన్నారు. దీని దృష్టిలో పెట్టుకొని హైదరాబాద్ చెందిన బ్రహ్మ%శీ% స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులచే కార్మికుల దినోత్సవం రోజున ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించనునట్లు ఆయన పేర్కొన్నారు. ఈ విలేకరుల సమావేశంలో కార్మిక సంఘాల ప్రతినిధులు రామడుగు మారుతీరావు, రంగు శంకర్, తాటి బుచ్చన్న గౌడ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ నుంచి జనసేనలోకి భారీ చేరికలు



అక్షర విజేత జీలుగుమిల్లి
జీలుగుమిల్లి మండల కేంద్రంలో గడ్డమనుగు రవికుమార్ గారి పర్యవేక్షణలో కార్యక్రమం.పసుపులేటి రాము గారి ఆధ్వర్యంలో 50 కుటుంబాలు వైసీపీ నుంచి జనసేన పార్టీలో చేరాయి.పోలవరం జనసేన–టీడీపీ–బీజేపీ ఉమ్మడి అభ్యర్థి చిర్రి బాలరాజు గారికి పెరుగుతోన్న ప్రజల మద్దతు.గడిచిన ఐదేళ్లలో దుస్థితికి దిగజారిన ఏపీ మళ్ళీ కోలుకోవాలంటే కచ్చితంగా ఎన్డీఏ కూటమి గెలవాల్సిందే అని, పోలవరం అసెంబ్లీ స్థానంలో కూటమి అభ్యర్థి చిర్రి బాలరాజు 50వేల మెజార్టీతో గెలవడం ఖాయమని గడ్డమనుగు గారు అన్నారు.??జగన్ పాలనలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని, వైసీపీ పట్ల కార్యకర్తల్లోనే తీవ్ర అసంతృప్తి నెలకొని ఉందని, మంచి జరగాలంటే మళ్ళీ కూటమి ప్రభుత్వమే రావాలనే కాంక్షతో తామంతా జనసేన పార్టీలోకి చేరుతున్నామని గొడ్డుముక్కల భాస్కర్ రావు చెప్పారు.??వైసీపీ జగన్ పాలనతో జనం విసిగిపోయారని, ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల్ని గెలిపించడానికి సిద్ధంగా ఉన్నారని చిర్రి బాలరాజు గారు పేర్కొన్నారు.

# అదుపు తప్పి కెమికల్ వ్యాన్ బోల్తా





అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి
కొమురంభీం జిల్లా కాగజ్ నగర్ మండలం బ్నురదగుడా సమీపంలో బుధవారం ఉదయం రొడ్డు ప్రమాదం జరిగింది. స్థానికుల వివరాల ప్రకారం.. కాగజ్ నగర్ మండలంలోని బ్నురదగుడా సమీపంలో అదుపు తప్పి ఓ కెమికల్ వ్యాన్ బోల్తా పడింది. ఈ ప్రమాదంలో డైవర్ కు స్వల్ప గాయాలు అయినట్లు సమాచారం ప్రమాదానికి సంబంధించి మరిన్ని పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలంలోని వాసవి భవన్ లో జరిగిన బిఆర్ఎస్ పార్టీ విస్తృత లిస్థాయి సమావేశం

అక్షర విజేత నేలకొండపల్లి
ఖమ్మం ఎంపీ అభ్యర్థిలినామ నాగేశ్వరావు మాట్లాడుతూకాంగ్రెస్ చాతగానితనం వల్లే కరవుకాంగ్రెస్ ను ఓడించాలినన్ను మంచి మెజార్టీతో గెలిపించాలినేలకొండపల్లి మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎంపీ అభ్యర్ది నామ నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ తాతా మధు, రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర,మాజీ ఎమ్మెల్యే లు కందాళ ఉపేందర్ రెడ్డి, సండ్ర వెంకట వీరయ్యనేలకొండపల్లి, ఏప్రిల్ 23 : రాష్ట్రంలో కరువుకు కారణమైన కాంగ్రెస్ ను ఈ ఎన్నికల్లో చిత్తుగా ఓడించి, తరిమికొట్టాలని బీఆర్ఎస్ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి నామ నాగేశ్వరావు పిలుపునిచ్చారు .నేలకొండపల్లిలో మంగళవారం పార్టీ మండల అధ్యక్షుడు బ్రహ్మయ్య అధ్యక్షతన జరిగిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశాల్లో నామ నాగేశ్వరావు మాట్లాడారు కెసిఆర్ పదేళ్లు రాష్ట్రాన్ని పరిపాలించి ,బ్రహ్మాండమైన అభివృద్ధిని చేశారని ,అభివృద్ధి ,సంక్షేమ%శీ%లో దేశంలోనే నెంబర్ వన్ గా చేశారని చెప్పారు .కాంగ్రెస్ ప్రభుత్వం చాతగాని తనం వల్ల రాష్ట్రంలోకరువు తాండవిస్తుందని ,సాగునీరందక చేతికొచ్చిన పంటలు ఎండిపోయి రైతులు తీవ్రంగా నష్టపోయారని, అన్నారు. ఈ విషయమై బీఆర్ఎస్ పార్టీ ప్రతినిధి బృందం పాలేరు నియోజకవర్గ %శీ% లోని నేలకొండపల్లి మండలం లో ఎండిపోయిన పంటలను పరిశీలించి , రైతులకు భరోసా కల్పించడం జరిగిందని తెలిపారు అంతేకాకుండా నష్టపోయిన రైతులను ఆదుకోవాలని ఎకరాకు 25 వేల రూపాయల పరిహారం చెల్లించాలని జిల్లా కలెక్టర్ను కలిసి వినతి పత్రం కూడా అందజేయడం జరిగిందని నామ ఈ సందర్భంగా గుర్తు చేశారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా పాలేరు చెరువు ఎండి పోయిందని ,ఇది ప్రభుత్వ చాతగాని తన%శీ% వల్లే జరిగిందని చెప్పారు .రాష్ట్రంలో దాదాపు 15 లక్షల ఎకరాలకు పైగా పంట నష్టం జరిగిందని



చెప్పారు.రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం నేర్పి తనను మంచి మెజార్టీతో గెలిపించి , మరింత అభివృద్ధికి అవకాశం కల్పించాలని పేర్కొన్నారు.ఈ సమావేశంలో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా మధు, మాజీ ఎమ్మెల్యే లు కందాల ఉపేందర్ రెడ్డి, సండ్ర వెంకట వీరయ్య, పార్టీ మండల కార్యదర్శి వై. శ్రీనివాసరావు జడ్పీ వైస్ చైర్మన్ మరికంటి ధనలక్ష్మి,యాతాకుల భాస్కర్ డీసీఎంఎస్ డైరెక్టర్ నాగుబండి శ్రీనివాసరావు నేలకొండపల్లి సొసైటీ అధ్యక్షులు సైదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ బిల్డింగ్ పనులను పెండింగ్ లేకుండా పూర్తి చేయాలి జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి

అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి
జిల్లా లో అన్ని గ్రామ పంచాయతి పరిదిలో గ్రామ పంచాయతి బిల్డింగ్ పనులను పెండింగ్ ఉంచకుండా పూర్తి చేయాలనీ జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అన్నారు. బుధ వారము టెలి కాన్ఫరెన్సు ద్వార మాట్లాడుతూ అన్ని గ్రామ పంచాయతిలలో గ్రామ పంచాయతి బిల్డింగ్ లకు సంబంధించి నిర్మాణ పనులు ముందే గ్రౌండ్ అయి మొదలైన వాటికి పనులు పూర్తి చేసి బిల్డింగ్ ను వాడుకలోకి తీసుకురావాలని అధికారులకు ఆదేశించారు. గ్రామ పంచాయతి పరిదిలో ఏ సమావేశము జరిగినా గ్రామ పంచాయతి బిల్డింగ్ ను ఉపయోగించుకోవచ్చని తెలిపారు. ఇప్పటివరకు గ్రామ పంచాయతి బిల్డింగ్స్ పనులు మొదలైనవాటికి ప్రతి రోజు పనులు జరిగి త్వరితగతిన పూర్తి అయ్యేటట్లు చూడాలన్నారు. గ్రామ పంచాయతి బిల్డింగ్స్ గ్రౌండ్ అయిన వాటిలో పూర్తి అయినవి ఎన్ని, ఇంకా మొదలు కానివి ఎన్ని, చేయాల్సిన వి ఎన్ని వివరాలు ఇవ్వాలన్నారు. వేసవి కాలం ఎండలు విపరీతంగా ఉన్నందున గ్రామాలలోప్రజలకు ఎక్కడ కూడా త్రాగునీటి సమస్య రాకుండా చూడాలన్నారు. ముఖ్యంగా పక్షులకు ప్రతి గ్రామం లో ప్లాస్టిక్ బౌల్స్ ఏర్పాటు చేసి నీటిని నింపి పెట్టాలని, అదేవిదంగా పశువులకు నీటి తొట్లు శుబ్రం చేసి నీటిని ఏర్పాటు చేసి ఫోటోలు పంపించాలన్నారు. పంచాయతి రాజ్ ఇ ఇ లు పూర్తి అయిన సి సి రోడ్ల కు ఎఫ్ టి ఓ జనరేట్ చేసే విదంగా చర్యలు తీసుకోవాలన్నారు.జిల్లా లో ఎన్ ఆర్ ఇ జి ఎస్ పనులలో లేబర్ సమీకరణ



చేస్తూ లక్ష్యం మేరకు అంచనా ప్రకారం ముందుకు వెళ్ళాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. లేబర్ సమీకరణ పై మండలం వారిగా ఏ మండలం లో ఎంత మంది లేబర్ వస్తున్నారు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ టెలి కాన్ఫరెన్సు లో డి ఆర్ డి ఏ శ్రినివాష్, డి పి ఓ జయసుధ , ఏం పి డి ఓ లు, ఏం పి ఓ లు సంబంధిత అదికారులు తదితరులు ఉన్నారు.

# గద్వాల కాంగ్రెస్ పార్టీలో చేరిన పలు గ్రామాల మాజీ సర్పంచులు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన - జెడ్పి చైర్ పర్సన్ సరితమ్మ...

అక్షర విజేత కేటి దొడ్డి:
గద్వాల నియోజకవర్గ పరిధిలోని రిటైర్డ్ తహసీల్దారు మున్నెప్ప,కేటిదొడ్డి మండల పరిధిలోని ఇర్కిచేడు తాండ మాజీ సర్పంచ్ సూర్య నాయక్,ఉమిత్యాల మాజీ సర్పంచ్ సక్కునాయక్,గట్టు మండలం వాయిలకుంట మాజీ సర్పంచ్ కృష్ణవేణి భర్త నరేందర్ నాయక్ లు బిఆర్ఎస్ పార్టీని వీడి జెడ్పి చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ. మున్సిపల్ చైర్మన్ బి.ఎస్.కేశవ్ వారిని కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు...పార్లమెంటు ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం తమవంతు కృషి చేస్తామని, కాంగ్రెస్ ప్రభుత్వంలోనే ఎస్టీ లకు న్యాయం జరుగుతుందని తెలిపారు...ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ తాన్యనాయక్,కౌన్సిలర్ టి.శ్రీనివాసులు, నాగేంద్ర యాదవ్, మాలమహానాడు శ్రీనివాసులు, కొట్టేష్, జమ్మిచేడు ఆనంద్, ఆనంద్



గౌడ్,ధరూర్ కుర్వ శ్రీనివాసులు, రాము యాదవ్, స్వామి నాయుడు తదితరులు ఉన్నారు

# పోలవరం నియోజకవర్గం జనసేన పార్టీ జీలుగుమిల్లి మండల ప్రచారం.

అక్షర విజేత జీలుగుమిల్లి.
జీలుగుమిల్లి మండలంలో ఎన్నికల పర్యటన భాగంగా జీలుగుమిల్లి, తాటియకులాగూడెం పంచాయతీలో జనసేన తెలుగుదేశం బీజేపీ ఉమ్మడి అభ్యర్థి చిర్రి బాలరాజు గారు, తెలుగుదేశం ఇంచార్జ్ బొరగం శ్రీనివాస్ గారు, ఏజెన్సీ టైగర్ శ్రీ కరాటం రాంబాబు గారు, గడ్డమనుగు రవి కుమార్ గారు పాల్గొన్నారు... పోలవరం కూటమి ఎమ్మెల్యే , ఎంపీ అభ్యర్థులను గెలిపించండి – జనసేన ఇంఛార్జి శ్రీ చిర్రి బాలరాజు గారు పోలవరం నియోజకవర్గంలో ఎమ్మెల్యే స్థానానికి గాజు గ్లాస్ గుర్తుకు లి ఓటు వేసే గెలిపించాలని, పార్లమెంట్ ఎంపీ స్థానానికి లిసైకిల్ గుర్తుకి ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరడం జరిగింది. ఉమ్మడి ప్రభుత్వం లో పవన్ కళ్యాణ్ గారు , నారా చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో ప్రజా సమస్యలు పరిష్కరిస్తామని ప్రజలకి హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో జనసేన జీలుగుమిల్లి మండల అధ్యక్షులు సీనియర్ నాయకులు, జనసైనికులు , జనసేన –



టీడీపీ –భాజపా నాయకులు , కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

విజేత

గురువారం ఏప్రిల్ 25,2024

హైదరాబాద్






## వివిధ గ్రామాలలో నూతన వధూవరులను ఆశీర్వదించిన: కొత్త కళ్యాణ్ రావు



అక్షరవిజేత చిన్నంబావి

వనపర్తి జిల్లా చిన్నంబావి మండల పరిధిలోని వివిధ గ్రామాలలో పలు వివాహాలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కొత్త కళ్యాణ్ రావు.చిన్నంబావి మండలం లోని పెద్ద మారూర్ గ్రామానికి చెందిన రత్నా రెడ్డి ఆహ్వానం మేరకు వారి కుమారుడు మహేష్ రెడ్డి పెళ్లికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.బెక్కెం గ్రామానికి చెందిన బాలు గారి ఆహ్వానం మేరకు వారి చెల్లెలు మానస వివాహానికి హాజరై నూతన వధూవరులను దీవించారు.పెద్దమారు గ్రామంలోని శివ గారి ఆహ్వానం మేరకు వారి యొక్క వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కొత్త కళ్యాణ్ రావు,చిన్నంబావి మండల అధ్యక్షులు చంద్రశేఖర్ యాదవ్,హనుమంతు రావు,రాజ్ కూమార్, బాలు యాదవ్,ప్రకాష్ యాదవ్,ఆకుల నారాయణ, పురేందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు



అక్షర విజేత నేలకొండపల్లి

ది.24.05.2024 పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి కేంద్రంలోని శ్రీ సీతారామ ఫంక్షన్ హాల్ నందు పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ బి.బ్లాక్ అధ్యక్షులు జెర్రిపోతుల సత్యనారాయణ-రాధ వారి కుమారుని వివాహ వేడుకలో డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ,రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు పాల్గొని నూతన వధూవరులు సాయి నాగ మురళీకృష్ణ-శ్రీభవాని లను ఆశీర్వదించారు..ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహ్మద్ జావిద్ జిల్లా ఓబిసి సెల్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దోబ్బల సౌజన్య, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మొక్క శేఖర్ గౌడ్, కార్పొరేటర్లు మలీదు వెంకటేశ్వర్లు, బచ్చులికూరి నాగరాజు,లకావత్ సైదులు,దోసపాటి శేఖర్, యడవల్లి నాగరాజు, నంబూరి నరేష్,పగీడికత్తుల సుదర్శన్, లంజంపల్లి వీరబాబు,కడియాల నరేష్, గట్టిగుండ్ల విజయ్,ధనవత్ సంతోష్, భూక్యా బాలాజీ,తదితరులు పాల్గొన్నారు..

## ఇంటర్ మీడియట్ ఫలితలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు అభినందించిన....

**జెడ్పి చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల ఇంచార్జీ సరితమ్మ....**



తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డ్ నిర్వహించిన పరీక్షలో ఈరోజు వెలువడిన ఫలితాలలో ఉత్తీర్ణులై ఉత్తమ సాధించిన గద్వాల నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న జూనియర్ కళాశాల విద్యార్థిని, విద్యార్థులకు జెడ్పి చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ అభినందనలు తెలిపారు... ఇలాగే మంచి నైపుణ్యాన్ని ప్రదర్శించి మనకు జన్మనిచ్చిన తల్లిదండ్రులకు,విద్యా బుద్దులు నేర్పిన గురువులకు,మన ఊరికి మంచిపేరు తీసుకుని రావాలని సరితమ్మ ఆకాంక్షించారు.....

## కామారెడ్డి మున్సిపల్ చైర్మన్ ను సన్మానించిన స.హ చట్ట పరిరక్షణ కమిటీ సభ్యులు



అక్షర జీవిత కామారెడ్డి బ్యూరో

ఇటీవల నియమితులైన కామారెడ్డి పురపాలక సంఘ చైర్మన్ శ్రీమతి గడ్డం ఇందు ప్రియ గారికి బుధవారం సమాచార హక్కు చట్ట పరిరక్షణ కమిటీ రాష్ట్ర డైరెక్టర్ ఎం.ఏ సలీం. మర్యాదపూర్వకము కలిసి శాలువా బొక్కెలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు అందజేయడం జరిగినది.

ఈ సందర్భంగా పురపాలక చైర్మన్ ఇందు ప్రియ గారు మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం 2005 ప్రజలలో తీసుకు వెళ్లడానికి స.హ చట్ట ప్రతినిధులను కొనియాడారు. అలాగే సమాచార హక్కు చట్టం 2005ను ప్రజలల్లోకి తీసుకు వెళ్లి ప్రజలను జాగ్రత్త చైతన్యవంతులుగా చేయటంలో పరిరక్షణ కమిటీ చేస్తున్న కృషిని అభినందించారు. అలాగే సమాచార హక్కు చట్టం అనేది పేద ప్రజలకు ఒక వజ్రాయుధం లాంటిదిఅని అన్నారు. ఈచట్టం ద్వారా కామారెడ్డి పురపాలక శాఖకు సంబంధించిన సమాచారాన్ని కూడా ప్రతి పౌరుడు పొందవచ్చు అని అన్నారు.తధానంతరం కామారెడ్డి పట్టణంలోని 37 వారిలో గల ప్రజల నీటి సమస్యలను మున్సిపల్ కమిషనర్ గారికి తెలియజేశారు. దీనిపై స్పందించిన మున్సిపల్ కమిషనర్ 37 వార్డులో ఉన్న మంచినీటి సమస్యలు మరియు మురికి కాలువ నిర్మాణాలను వెంటనే పరిష్కారిస్తానని అన్నారు.ఇట్టి సన్మాన కార్యక్రమంలో స.హ చట్ట పరిరక్షణ కమిటీ జోనల్ అధ్యక్షులు సిర్నాపల్లి ప్రదీప్ కుమార్, జిల్లా అధ్యక్షులు శివపూజ లింబయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.వి భాస్కర్ జిల్లా మహిళా అధ్యక్షురాలు షబాన బేగం, మరియు మహిళ కార్యదర్శి జమున జిల్లా సలహాదారులు మహ్మద్ అజీజ్ ఖాన్, మొహమ్మద్ అఖిల్, జిల్లా కార్యదర్శి వడ్ల సుదర్శన్ డైరీ లింగం రవి, అన్వర్ గౌరీ, శ్రీనివాసరాజు తదితరులు పాల్గొన్నారు.

## మోడీ పరిపాలననే దేశానికి శ్రీరామరక్ష

**ఎంపీగా గెలిచిన వెంటనే వికారాబాద్ కు ఎంఎంటీఎస్ సౌకర్యం కల్పిస్తా**

**బిజెపి పార్టీ ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి**



అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి

దేశానికి మోడీ పరిపాలన శ్రీరామరక్ష చేవెళ్ల బిజెపి ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. బుధవారం జిల్లా అధ్యక్షుడు కోకట్ మాధవరెడ్డి ఆధ్వర్యంలో ఉదయం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ఎస్ ఏ పి కళాశాల గ్రౌండ్ లో, డైట్ కళాశాల గ్రౌండ్ లో వాకింగ్ చేస్తున్న వారితో కలిసి కొండా విశ్వేశ్వర్ రెడ్డి ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి ఒక్కరు ఆలోచించి ఓటు వేయాలని, ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదని అన్నారు. నరేంద్ర మోడీ పరిపాలన దేశానికి శ్రీరామ రక్ష అని, మోడీ పాలనలో దేశం వేగంగా అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఎంపీ అయిన వెంటనే వికారాబాద్ కు ఎం ఎం పి ఎస్ సౌకర్యం కల్పిస్తానని అన్నారు. ప్రతి ఒక్కరు కమలం గుర్తుకు ఓటు వేయడమే కాకుండా, ఒక్కొక్కరు పదిమందితో ఓటు వేయించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వడ్ల నందు, కోట్ పల్లి ఎంపీపీ శ్రీనివాసరెడ్డి, కేపీ రాజు, పోకల సతీష్, మద్ది బుచ్చిరెడ్డి, బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తగరం వారి పెళ్లి శుభ కార్యక్రమంలో పాల్గొన్న చిన్నంబావి మండల బిఆర్ఎస్ నాయకులు



అక్షరవిజేత చిన్నంబావి

వనపర్తి జిల్లా చిన్నంబావి మండల పరిధిలోని కొప్పునూరు గ్రామంలో తగరం బుచ్చమ్మ తగరం చిన్న నరసింహ్మ ఆహ్వానం మేరకు తగరం గోపాల్ శ్రీవాణి వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన చిన్నంబావి మండల ఎంపీపీ సోమేశ్వరమ్మ,జడ్పిటిసి కేశిరెడ్డి వెంకట్రావమ్మ,రాష్ట్ర నాయకులు అభిలాష్ రావు స్థానిక నాయకులు కేసిరెడ్డి చిన్నరెడ్డి,మహేశ్వర్ రెడ్డి,ఆటో కురుమయ్య,ఎంపీటీసీ లక్ష్మీకుర్మయ్య,అపోలో జ్యోతి కృష్ణయ్య మండల కో ఆప్షన్ కాజా పాషా,మాజీ ఉపసర్పంచ్ ఆనంద్,డేగ శేఖర్,మనీవర్ధన్ రెడ్డి,మాజీ ఎస్ఎంసి చైర్మన్లు ఉగ్ర నరసింహ,నాగరాజు,వనపర్తి జిల్లా దండోరా నాయకులు మద్దిలేటి,తగరం కుర్మయ్య,ఉదయ్ కుమార్,చెల్లపాడు పెద్ద నర్సింహ్మా,కానుగల రాజు,తగరం శ్రీను,తగరం గోపాలకృష్ణ,చంద్రుడు,చక్రవర్తి, కృష్ణయ్య,తదితరులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## పాలీసెట్ - 2024 ప్రవేశ పరీక్ష ఫీజు చెల్లింపుకు గడువు పెంపు

**పాలీసెట్ జిల్లా కోఆర్డినేటర్, ప్రిన్సిపల్ ఎం పరమేశ్వర్**



అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి

పాలీసెట్ – 2024 ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకునే తేదీ పొడిగి%శీ%పబడిందని పాలీసెట్ జిల్లా కోఆర్డినేటర్, ప్రిన్సిపాల్ గవర్నమెంట్ పాలిటెక్నిక్, వికారాబాద్, ఎం. పరమేశ్వర్ ఒక ప్రకటన లో తెలిపారు.ఈ నెల 28 వరకు ఎలాంటి అపరాధ రుసుము లేకుండా ఫీజు చెలించవచ్చని అన్నారు. 100 రూపాయల అపరాధ రుసుముతో ఈ నెల 30 తేదీ వరకు, 300 రూపాయల అపరాధ రుసుముతో వచ్చే నెల మే 20 వరకు ఫీజు చెలించవచ్చని అన్నారు. ప్రవేశ పరీక్ష వచ్చేనెల 24వ తేదీన ఉంటుందని ఆయన తెలిపారు.

## స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధకురాలు తోట ఉత్తేజిత




అక్షర విజేత ఎర్రుపాలెం:

బుధవారం ప్రకటించిన ఇంటర్ ప్రథమ సంవత్సర ఫలితాలలో అత్యుత్తమ ఫస్ట్ ర్యాంక్ సాధించిన ఎర్రుపాలెం మండలం మీనవోలు గ్రామంలోని శ్రీ భాస్కర మెమోరియల్ స్కూల్ పూర్వ విద్యార్థి తోట శ్రీనివాసరావు కుమార్తె ఉత్తేజిత 470/468 మార్కులతో స్టేట్ ప్రథమ ర్యాంక్ సాధించినట్లు తెలిపారు. పట్టుదల నేర్పు ఉంటే ఏదైనా సాధ్యమేనని తన అపారమైన జ్ఞానంతో, అధ్యాపకులు ప్రోత్సాహంతో, తల్లిదండ్రుల సహకారంతో, ఇంతటి గొప్ప ప్రతిభను చాటిన చిన్నారికి శ్రీ భాస్కర మెమోరియల్ స్కూల్ కరెస్పాండెంట్ బట్లపెను మర్తి సూర్యనారాయణ,డైరెక్టర్ వెంకటేశ్వరావు ,ఉపాధ్యాయు లు, గ్రామస్తులు ఉత్తేజకు శుభాభినందనలు తెలియజేశారు .పైసదువులో కూడాఉన్నతశిఖరాలకుచేరుకొని గ్రామానికి, గురువులకు, పాఠశాలలకు పేరు ప్రఖ్యాతలు తేవాలని ఆకాంక్షించారు

## మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం వాయిదా




అక్షర విజేత,చొప్పదండి:

చొప్పదండి పట్టణంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలోని డా? బి ఆర్ అంబేద్కర్ సమావేశ మందిరంలో మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు చిలుక రవీందర్అధ్యక్షతన బుధవారం జరుగవలసిన మండల ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశము వాయిదా పడింది నిర్ణీత సమావేశానికి గౌరవ సభ్యులు యం పి టి సిలు, అధికారులు పార్లమెంటు ఎన్నికల దృష్ట్యా ఎన్నికల కోడ్ అమలులోవుండటంవలన సరిపడకోరం సభ్యులు హజరు లేకపోవటంతో సభను వాయిదా వేసుకుని పార్లమెంటు ఎన్నికల కోడ్ ముగిసాక తదుపరి మండల ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశమును నిర్వహించుకొనుటకుగాను వివరాలను త్వరలో తెలుపుతామని సమావేశాన్ని ముగించారు. ఈ సమావేశంలో యం పి డి వో వేణుగోపాలరావు,యం , గ్రామ ప్రత్యేక అధికారులు , మండల అధికారులు, కార్యాలయ పర్యవేక్షకులు వి శ్రవణ్ కుమార్ రావు, కార్యాలయ సిబ్బంది మొదలగువారు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాలలో సత్తా చాటిన ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు






అక్షర విజేత మరిపెడ:-
మరిపెడ ప్రభుత్వ కళాశాల విద్యార్థులు జిల్లా స్థాయిలో అత్యున్నతమైన మార్కులను సాధించి ప్రతిభను చాటారు. ద్వితీయ సంవత్సరం విద్యార్థుల్లో బైపిసి విభాగం నందు
బి .నవీన్ 911మార్కులు,
ఏ. మధు 874 మార్కులు
బి. అఖిల్ 871
ఎం. అనుష 837
ఎంపీసీ విభాగం నందు బి అనురాధ 811మార్కులు హెచ్ఈసి విభాగము నందు జి గీతిక 578, జి నవ్య 543 సాధించగా ప్రథమ సంవత్సరం విద్యార్థులు ఎంపీసీ విభాగంలో బి సంకీర్తన 417 మార్కులు, దేవరశెట్టి మనోహర్ 403 మార్కులు, బైపీసీ విభాగంలో బి సుదేష్ కుమారి 335 మార్కులు, టీ తరుణ్ కుమార్ 279 మార్కులు హెచ్ఈసి విభాగంలో పి సాయికుమార్ 347 మార్కులు సిసి విభాగంలో పి జస్వంత్ 221 మార్కులు సాధించారు. అత్యుత్తమ మార్కులు సాధించిన కళాశాల విద్యార్థిని విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ .వి శ్రీనివాసరావు , అధ్యాపక . ఆజ్ఞాపకేతర బృందం అభినందనలు తెలియజేశారు

## వర్గల్ కమాన్ వద్ద వాహన తనిఖీలు 70,000 /-రూపాయలనగదు సీజ్



అక్షర విజేత గజ్వేల్ :-
గౌరారం ఎస్ఐ శివకుమార్, సిబ్బందితో కలిసి వర్గల్ కమాన్ వద్ద ఈ ఉదయం తెల్లవారుజామున సర్ప్రైజ్ వాహనాల తనిఖీ నిర్వహించగా మహమ్మద్ నబీ, నివాసం గజ్వేల్, తన బొలోరో వాహనంలో 70,000/- ఎలాంటి ఆధారాలు డబ్బులు ఉండగా సీజ్ చేయడం జరిగింది ఈ సందర్భంగా గౌరారం ఎస్ఐ శివకుమార్ మాట్లాడుతూ పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం లోక్ సభ ఎన్నికల సందర్భంగా సర్ప్రైజ్ వాహనాల తనిఖీ నిర్వహించడం జరుగుతుంది 50 వేల కంటే ఎక్కువ డబ్బులు తీసుకొని వెళ్లేటప్పుడు వాటికి సంబంధించిన పత్రాలు దగ్గర ఉంచుకోవాలని సూచించారు. పై సీజ్ చేసిన డబ్బులను జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఉన్న గ్రీవెన్స్ కమిటీకి అప్పగించడం జరిగింది. అక్కడ డబ్బులకు సంబంధించిన ఆధారాలు చూపించుకుని డబ్బులు రిలీజ్ చేసుకోవచ్చు.

## ఇంటర్ ఫలితాలలో శ్రీ చైతన్య జూనియర్ కళాశాల విద్యార్థుల విజయభేరి



అక్షర విజేత,చొప్పదండి:
బుధవారం రోజున ఇంటర్ బోర్డు ప్రకటించిన ఫలితాలలో చొప్పదండి శ్రీ చైతన్య జూనియర్ కళాశాల విద్యార్థులు విజయ డంక మోగించినట్లు కళాశాల కరస్పాండెంట్ రత్నాకర్ రెడ్డి ప్రిన్సిపాల్ వెంకటరమణ తెలిపారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 972,972,968,962,956,956, 949,947,946,,932,930,930,913,905,901 ప్రథమ సంవత్సరంలో, 466,457,457, 451,447,437,437, 430,428,423,409,400 మార్కులు సాధించిన విద్యార్థులను కళాశాల యాజమాన్యం అభినందించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ఆంజనేయులు, స్వప్న గంగధర్ పాల్గొన్నారు

# రైతులు వేసవిలో లోతు దుక్కులు చేసుకోవాలి మండల వ్యవసాయ అధికారి టి.నాగేందర్ రెడ్డి



అక్షర విజేత గజ్వేల్ :-(మార్కుక్ )
రైతులు వేసవి కాలంలో లోతు దుక్కులను చేసుకోవాలని మర్కుక్ మండల వ్యవసాయ అధికారి డా.టి.నాగేందర్ రెడ్డి తెలియజేశారు. వేయబోయే పంటను బట్టి తగినంత లోతుగా దుక్కి దున్నుకోవాలని అన్నారు. కంది, ఆముదం, పత్తి వంటి పంటలలో లోతు గా వేర్లు వెళ్లుతాయి అందువలన పంటకు తగ్గట్టుగా సాగు మరియు దున్నుకోవాలని అన్నారు. మొక్కజొన్న, జొన్న, వేరుశనగ మొదలగు పంటల వేర్లు మధ్యరకంగా ఉంటాయి దానికి గాను 15 నుండి 20 సెం.మీ. లోతు సరిపోతుంది. లోతుగా దున్నినప్పుడు గట్టిపొర విచ్ఛిన్నమై నేల గుల్లగా తయారవడమే కాకుండా నేలలో గాలి శాతం మరియు నీటిని పీల్చుకునే లక్షణాలు పెరుగుతాయి. తద్వారా సూక్ష్మజీవుల సంతతి, చర్యలు పెరుగుతాయి. దీని వల్ల నేలలోని సేంద్రియ పదార్థాలు త్వరగా విచ్ఛిన్నమై పోషకాలుగా విడుదల అవుతాయి. మరియు కలుపు మొక్కల వేర్లు, పురుగు మందుల అవశేషాలు నేలలో ఉంటాయి. వీటిని లోతు దుక్కుల ద్వారా విష పదార్థాలు విచ్ఛిన్నమై పంటల దిగుబడి పెరుగుతుంది. మరియు వర్షపు నీరు లోపలి పొరలలోకి ఇంకి భూమి సారాన్ని పెంచుతుంది. వేసవి దుక్కి దున్నటం ద్వారా కలుపు మొక్కలన్నీ వేర్లతో పెకిలించి నేల లోపలి పొరల్లోకి చేరతాయి. దీని వలన అధిక సూర్యరశ్మి సోకి కలుపు మొక్కల విత్తనములు నిర్వీర్యం అవుతాయి. నేలను తిరగవేయడం వలన నేలలోని చీడపురుగులన్ని నేలపైకి రావడం వలన పక్షులు వాటిని తిని చంపి వేస్తాయి. నేల భౌతిక లక్షణాలు మెరుగుపడతాయి. తద్వారా వివిధ పంటలకు కావలసిన లోతైన బీజ పీఠం ఏర్పడుతుంది. వేసవిలో దుక్కి దున్నే ముందు నేలలో పశువుల ఎరువుగాని, కంపోస్టు ఎరువు గాని మరియు చెరువులోని నల్లమట్టిని గాని వెదజల్లడం వలన నేల సారవంతమౌతుంది. వేసవిలో లోతు దుక్కులు చేయడం ద్వారా కలుపు మొక్కలు వాటి విత్తనాలు నశింపబడతాయి. మొండి జాతికి చెందిన తుంగ వంటి కలుపు మొక్కలు అన్ని రకాల నేలల్లో సమస్యాత్మకంగా మారుతున్నవి. ఇలాంటి కలుపు మొక్కల దుంపలు లోతు దుక్కులు చేయడం వలన సూర్యరశ్మికి బహిర్గతమై చనిపోతాయి. ఇవి ఏ కారణం చేతనైనా నేల లోపలి పొరలు గట్టిపడి, మురుగునీరు పోవు మార్గం లేనపుడు గాలి మరియు నీటి శాతం మొక్కకు తగు మోతాదులో తగ్గుతుంది. దీని ద్వారా పంటల మొక్కల వేర్లు పెరుగుదల, పోషకాల లభ్యత తగ్గి, శ్వాసక్రియ లాంటి చర్యలు తగ్గుతాయి. వీటి ద్వారా పంట మొక్కలు చనిపోవడం జరుగుతుంది. ఈ సమస్యను నివారించడానికి వేసవి దుక్కులు చేయడం ద్వారా భూమిలోని గట్టి పొరలు విచ్ఛిన్నమై నేల గుల్లబారుతుంది. మరియు నేలలో గాలి శాతం, నీటిని పీల్చుకొనే లక్షణాలు పెరుగుతాయి. వీటి ద్వారా సూక్ష్మజీవుల సంతతి చర్యలు పెరుగుతాయి. కావున వేసవి దుక్కులు దున్నుకొని, నేల సారవంతత కాపాడుతూ అధిక దిగుబడులు పొందవచ్చు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు రజనీకాంత్ మరియు విష్ణువర్ధన్ పాల్గొన్నారు.

## మహిపాల్ రెడ్డి ని హత్య చేసిన కేసులో ఇద్దరు నిందితులను అరెస్టు చేసిన గజ్వేల్ రూరల్ సిఐ మహేందర్ రెడ్డి



అక్షర విజేత గజ్వేల్ :-
జగదేవపూర్ పోలీస్ స్టేషన్ కేసు యొక్క వివరాలు గజ్వేల్ రూరల్ సిఐ మహేందర్రెడ్డి తెలియపరుస్తూ
తేది 21-04-2024 సాయంత్రం 5:30 గంటలకు స్థానిక రామ్ రెడ్డి చికెన్ షాప్ లో పనిచేసే పశ్చిమబెంగాల్ రాష్ట్రాని కి చెందిన వర్కర్లు కుర్బాన్ అలీ మొల్ల, రూబల్ (ఇద్దరు మేజర్లు) చికెన్ షాప్ కౌంటర్ లో ఉన్న డబ్బును సొంతం చేసుకోవాలి అనే దురుద్దేశ్యంతో యజమాని అయిన బుచ్చిరెడ్డి మహిపాల్ రెడ్డి ని షాప్ వెనుక గదిలోకి పిలిచి గొంతు పిసికి హత్య చేసి కౌంటర్ లోని డబ్బుని తీసికొని పారిపోయినారు. ఇట్టి హత్య పైన మృతుని సోదరుడు బుచ్చిరెడ్డి శ్రీపాల్ రెడ్డి పోలీస్టేషన్ లో ఫిర్యాదు చేయగా, జగదేవ్పూర్ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ చంద్రమోహన్ కేసు నమోదు చేసి వెంటనే దర్యాప్తును గజ్వేల్ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ పి. మహేందర్ రెడ్డి కి అప్పగించారు. అదే రోజు నిందితులు అటో లో ప్రజ్ఞాపూర్ కి వెళ్లి అక్కడ నుండి ఆర్టిసి బస్సు లో సికందరాబాద్ కు చేరుకొని అక్కడ హౌరా వెళ్ళు ఈస్ట్ కోస్ట్ ఎక్స్ప్రెస్ ట్రైన్ లో ఎక్కి పారిపోతుండగా, సిపి సిద్ధిపేట ఆదేశానుసారం జగదేవ్పూర్ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ చంద్రమోహన్ మరియు సిబ్బంది ఒక టీమ్ గా ఏర్పడి అధునాతన సంకేతికను ఉపయోగించి ట్రైన్ లో పారిపోతున్న నిందితులను గుర్తించి రైల్వే పోలీసులకు సిసి పుటేజి లోని నిందితుల ఫోటోలను పంపగా, వారు నిందితులను తేది:23-04-2024 ఉదయం 10:30 గంటలకు విశాఖపట్టణం (వైజాగ్) రైల్వే స్టేషన్ లోపట్టుకున్నారు. విశాఖపట్టణం రైల్వే పోలీసులు నిందుతులను జగదేవ్పూర్ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ చంద్రమోహన్ ,సిబ్బంది నాగరాజు, రాకేశ్ ,సురేష్, పర్శరాములకు అప్పగించినారు. తేది 23-04-2024 రాత్రి 10:00 గంటలకు దర్యాప్తు అధికారి అయిన గజ్వేల్ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ పి. మహేందర్ రెడ్డి ముందు సబ్ ఇన్స్పెక్టర్ చంద్రమోహన్ నిందితులను హాజరు పరచగా , నిందితులు పని సరిగ్గా చేయనందున మహిపాల్ రెడ్డి మందలించగా దానిని మనస్సులో పెట్టుకుని మరియు కౌంటర్ లో ఉన్న డబ్బును సొంతం చేసుకోవాలి అనే దురుద్దేశ్యంతో మహిపాల్ రెడ్డి ని హత్య చేసినట్టు విచారణలో ఒప్పుకున్నారు.అదేవిధంగా వారి వద్ద నుండి సెల్ ఫోన్లను, నగదును సీజ్ చేయడం జరిగింది. విచారణ అనంతరం తేది 24-04-2024 నిందితులు కుర్బాన్ అలీ మొల్ల, రూబల్ లను రిమాండ్ కు పంపడం జరిగింది. ఈ సందర్భంగా కేసు చేదనులో కీలకపాత్ర వహించిన జగదేవపూర్ ఎస్ఐ చంద్రమోహన్, ఇన్స్పెక్టర్ పి. మహేందర్ రెడ్డి, మరియు పోలీస్ సిబ్బంది ని గజ్వేల్%ాజూ ా%.పురషోత్తం రెడ్డి అభినందించడం జరిగిందని గజ్వేల్ రూరల్ సీఐ మహేందర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

## బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి నామినేషన్ దాఖలు కుత్బుల్లాపూర్ నుండి ఎమ్మెల్యే కేపీ.వివేకానంద ఆధ్వర్యంలో భారీగా తరలిన గులాబీ శ్రేణులు భారీ మెజారిటీతో రాగిడి లక్ష్మారెడ్డి గెలిపించాలని కేటీఆర్



అక్షర విజేత, కుత్బుల్లాపూర్ :- మల్కాజ్గిరి పార్లమెంట్ ఎన్నికల్లో మొదటి ఘట్టమైన నామినేషన్ల సమర్పణ పర్వంలో బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి నామినేషన్ దాఖలు కార్యక్రమం విజయోత్సవ ర్యాలీని తలపించింది. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నుండి ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద ఆధ్వర్యంలో నియోజకవర్గానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలి వెళ్లారు. ఈ నామినేషన్ దాఖల కార్యక్రమానికి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరై గత పదేళ్ల కాలంలో బిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధిని వివరిస్తూ గత పదేళ్ల కాలంలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం, రాష్ట్రంలో వంద రోజుల కాంగ్రెస్ పాలనపై నిప్పులు చెరిగారు.పదేళ్ల బిఆర్ఎస్ పాలన నిజం.వంద రోజుల కాంగ్రెస్ పాలన అబద్ధం, పదేళ్ల బిజెపి పాలన మోసం.బడే బాయ్, చోటే బాయ్ లు అరచేతిలో వైకుంఠం చూపుతో ప్రజలను మోసం చేస్తున్నారు. బడే బాయ్ 2014 ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానం ప్రకారం నల్లధనం తెచ్చిండా, ప్రజలకు పంచిండా... ఆరు హామీలతో ఎన్నికల్లో గెలిచి గద్దెనెక్కిన చోటె బాయ్ ఏ ఒక్క హామీనైన అమలు పరిచిండా.ఒకరేమో మతం పేరుతో రాజకీయాలు చేస్తరు, ఒకరేమో యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి మీద ఒట్లు వేసి రాజకీయాలు చేస్తరు మనం కట్టలేదా గుడులు. మనకు లేదా భక్తి? సంక్షేమాన్ని గాలికి వదిలేసి ప్రజల బలహీనతలతో ఆటలాడుకునే ఇలాంటి రాజకీయ నాయకులకు మే 13న జరిగే ఎన్నికల్లో సరైన బుద్ధి చెప్పాలి.ఒకసారి మోసపోతే ప్రజలను మోసం చేసిండు అంటరు, రెండోసారి కూడా అదే తప్పు చేసి మోసపోతే ప్రజలే మోసపోయిర్రు అంటరు ఈ ఎన్నికల్లో వలస పక్షులైన ఈటెల రాజేందర్ ను, పట్నం సునీత మహేందర్ రెడ్డిలను పక్కకు పెట్టి స్థానికుడు, మన ఉప్పల్లో ఉంటూ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండే నాయకుడు రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించి పార్లమెంట్లో తెలంగాణ వాణిని వినిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో మల్కాజ్గిరి పార్లమెంట్ పరిధిలోని ఎమ్మెల్సీలు సురభీ వాణి, శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి, దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, బండారి లక్ష్మారెడ్డి, మర్రి రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## పాములపర్తి ఆడబిడ్డకు మర్కుక్ మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు ఎంపీపీ పాండు గౌడ్ పుస్తె మెట్టెలు బహూకరణ



అక్షర విజేత గజ్వేల్ :–(మార్కుక్ )
మర్కుక్ మండలం పాములపర్తి గ్రామానికి చెందిన ఆడపడుచు తలారి సత్తమ్మ మల్లయ్యల కూతురు సౌందర్య వివాహానికి మర్కుక్ మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు ఎంపీపీ పాండు గౌడ్ పుస్తె మెట్టెలు అందించి మరోసారి ఉదారత్వం చాటుకున్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ మేము సంపాదించిన రూపాయి కష్టార్జితం నుండి కన్న ఊరికి సాయంగా ఆపతి సంపదలో ఊరికి నావంతు నేను కూడా భాగస్వామ్యం కావడం నాకెంతో ఆనందంగా ఉందన్నారు.వారి సేవాగుణం చూసి అక్కడ ఉన్న బంధువులు ఈ ఊర్లో మంచి సంస్కృతి ఉందని ప్రత్యక్ష్యంగా అభినందనలు తెలిపారు.వారితో పాటుగా మాజీ యూత్ మండల అధ్యక్షులు కర్ణాకర్ చెక్కలి రాములు తాజా మాజీ వార్డు సభ్యులు గణేష్ చాకలి నర్సింలు కృష్ణ రమేష్ లతో కలసి అందించారు

## నిరుపేద వధువు వివాహానికి పుస్తె మట్టెలు బహుకరించిన టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి దేవులపల్లి యాదగిరి



అక్షర విజేత నంగునూరు:–
చిన్న కోడూరు మండలం చంద్లపూర్ గ్రామంలోని నిరుపేద కుటుంబనికి చెందిన కీర్తి శేషులు కొమ్ము భిక్షపతి,కీర్తి శేషులు రాజమణిల కూతురు ప్రియాంక వివాహానికి టీపీసీసీ రాష్ట్ర దేవులపల్లి యాదగిరి స్వంత డబ్బులతో పుస్తె మట్టెలను చేయించిన పుస్తె మెట్టెలను బుధవారం రోజు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తప్పేట శంకర్ చేతుల మీదుగా అమ్మాయి అత్త మామ లకు అందించారు.గ్రామానికి చెందిన కొంతమంది యువకులు అమ్మాయి తల్లి దండ్రుల ఇద్దరు చనిపోయారు కావున ఆర్థిక పరిస్థితి పేదరికం గురించి తెలుసుకున్న యాదగిరి వెంటనే స్పందించి తన వంతుగా సొంత డబ్బులతో వధువుకు పుస్తే మెట్టెలు పంపి తన ధాత్రుత్వాన్ని చాటుకున్నారు. గ్రామస్తులు, అమ్మాయి తల్లి దండ్రులు, బంధువులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు అందరు వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## ఎల్ ఓ సి అందజేసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు:ఇటిక్యాల కృష్ణప్రసాద్ యాదవ్



అక్షరవిజేత చిన్నంబావి
చిన్నంబావి మండల పరిధిలోనీ లక్ష్మిపల్లి గ్రామానికి చెందిన పద్మమ్మ (భర్త సత్యనారాయణ) అనారోగ్యంతో హైదరాబాద్ నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న విషయాని మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు గారికి తెలియజేసిన మాజీ జడ్పీటీసీ కృష్ణప్రసాద్ యాదవ్,స్పందించిన మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు ముఖ్యమంత్రి సహాయ నిది నుండి 250000/–(రెండు లక్షల యాభై వేల రూపాయలు) ఎల్ ఓ సి మంజూరు చేశారు.చికిత్స పొందడానికి ఎల్ ఓ సి మంజూరు చేసిన ముఖ్యమంత్రి ఎనములు రేవంత్ రెడ్డి సార్ కు మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు సార్ కు మాకు సహకరించిన మాజీ జడ్పీటీసీ కృష్ణప్రసాద్ యాదవ్ కు ఎల్లవేళలా రుణపడి ఉంటామని పద్మమ్మ వారి కుటుంబ సభ్యులు తెలియజేశారు.

# కాంగ్రెస్ తోనే అభివృద్ధి సాధ్యం

## -ఎంపీ అరవింద్ జిల్లాకు చేసిందేమి లేదు
## -కాంగ్రెస్ నాయకులు ధర్మపూరి సంజయ్



అక్షర విజేత, నిజామాబాద్ సిటి : రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాడినందున సంక్షేమం, అభివృద్ధి వేగంగా కొనసాగుతుందని, అందుకని నిజామాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థిగా పోటి చేస్తున్న జీవన్ రెడ్డిని భారీ మెజారిటీతో ప్రజలు గెలించాలని మాజీ మేయర్, కాంగ్రెస్ నాయకులు ధర్మపూరి సంజయ్ కోరారు. బుధవారం నిజామాబాద్ నగరంలోని ప్రగతి నగర్ లో గల మున్నూరు కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ అని డైనమిక్ నాయకుడు రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని తెలిపారు. ప్రస్తుతం కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న జీవన్ రెడ్డి 6సార్లు ఎమ్మెల్యేగా, మంత్రిగా, ఎమ్మెల్సీగా అపార అనుభవం ఉన్న రాజకీయ నాయకుడని, రైతు బిడ్డ అని గుర్తు చేశారు. జీవన్ రెడ్డి ప్రజలకు అందించిన సేవలను గుర్తించి కాంగ్రెస్ అధిష్టానం ఎంపీ అభ్యర్థిగా అవకాశం కల్పించిందని అన్నారు.

కేంద్రంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని నిజామాబాద్ జిల్లాలో భారీ మెజార్టీతో జీవన్ రెడ్డి గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ హయంలోని మెడికల్ కళాశాల, తెలంగాణ యూనివర్సిటీ ఏర్పాటు అయిందని గుర్తు చేశారు. జిల్లాలో ప్రజలకు తాగునీటి కొరత లేకుండా డిఎస్ ఇంటింటికి గోదావరి నీళ్లు అందించారని అన్నారు. అదేవిధంగా గతంలో జర్నలిస్టులకు రెండు దఫాలు ఇల్లు స్థలాలు ఇచ్చారని తెలిపారు. కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డిని గెలిపిస్తే తెలంగాణ యూనివర్సిటీకి అభివృద్ధి చేసి చూపిస్తామని అన్నారు. అదేవిధంగా డిఎస్ హయాంలో జక్రాన్ పల్లిలో ఎయిర్ పోర్ట్ ఏర్పాటుకు ప్రతిపాదన పెట్టినప్పటికీ ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్న చందంగా మరుగున పడిందని అన్నారు. తెలంగాణ యూని వర్సిటీకి ఎంపీ ధర్మపురి అరవింద్ ఎలాంటి నిధులు ఇచ్చారో చెప్పాలని ప్రశ్నించారు. జిల్లా అభివృద్ధిని బిఆర్ఎస్, బిజెపి పూర్తిగా విస్మరించిందని అన్నారు. అసలు భగవం తుడికి రాజకీయాలకు సంబం ధం ఏమిటి అని దేవుడు పేరు చెప్పుకొని బిజెపి రాజ కీయం చేస్తుందని మండిపడ్డా రూ.2014 ఎంపీ ఎన్నికల్లో కల్వకుంట్ల కవిత పసుపు బోర్డు తీసుకొస్తానని ప్రజలను మోసం చేసిన విషయం విధితమే. 2019ఎన్నికలో పసుపు బోర్డు తెస్తానని గత ఎంపీ ఎన్నికల్లో బాండ్ పేపర్ రాసి మోసం చేసిన ధర్మపురి అరవింద్ ఇప్పటివరకు పసుపు బోర్డు అడ్రస్ ఎక్కడ అని ప్రశ్నించారు. పసుపు బోర్డు దిక్కు లేదు కానీ ఇప్పుడు షుగర్ ఫ్యాక్టరీ తెరిపిస్తానని అరవింద్ అనడం విడ్డూరంగా ఉందన్నారు. గత కాంగ్రెస్ హయాంలో నిజామాబాద్ లో క్రీడా ప్రాంగణాని కోసం ముబారక్ నగర్ లో స్థల సేకరణకు పరిశీలన చేశారని తెలిపారు. నిజామాబాద్ నగరంలో విచ్చలవిడిగా శివాల యాలు, రామాలయాల భూ ములను కబ్జా చేశారని, కబ్జాలని బిఆర్ఎస్, బిజెపి ఆపలేకపోయారని ధ్వజమెత్తారు. భూ కబ్జాలపై కాంగ్రెస్ పార్టీ పూర్తిగా విచారణ చేప డుతుందన్నారు. క్రీడా ప్రాంగణ ఏర్పా టుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. జిల్లా నుంచి అంతర్జాతీయ స్థాయిలో ఎందరో క్రీడాకారులు రాణించారని అయినా ఇప్పటికీ నిజామాబాద్ లో సరియైన క్రీడా ప్రాంగణం లేకపోవడం విచారకరమన్నారు. నిజామాబాద్ లో పసుపు బోర్డు ఏర్పాటు చేసేది లేదని పార్లమెంట్లో కేంద్రమంత్రి చెబితే ప్రధాని మోదీ మాత్రం నిజామాబాద్ లో పసుపు బోర్డు ఏర్పాటు చేస్తామని చెప్పడం అర్థం లేదని అన్నారు. ఈ మాటలు చూస్తుంటే కేవలం ఎన్నికల స్టంట్ గానే అనిపిస్తుం దన్నారు.

## బండి సంజయ్ సమక్షంలో మంద శ్రీరామ్ ఆధ్వర్యంలో బీజేపీ లో చేరిన 150 మంది యువకులు, మహిళలు

### బిజెపి పట్ల దేశ రక్షణ పట్ల ప్రధాని మోడీ తీసుకుంటున్న నిర్ణయాలు నచ్చి బిజెపిలో చేరిన బిఆర్ఎస్ యువజన నాయకుడు మంద శ్రీరామ్

అక్షర విజేత,చొప్పదండి:
కరీంనగర్ జిల్లా చొప్పదండి పట్టణం లోని శ్రీ లక్ష్మి ఫంక్షన్ హాల్ జరిగిన బీజేపీ సమావేశం లో కరీంనగర్ ఎంపీ, బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీ యువజన నాయకుడు మంద శ్రీరామ్ బీజేపీ లో చేరారు. మంద శ్రీరామ్ తో పాటు 150 మంది యువకులు, మహిళలు కూడా బీజేపీ లో చేరారు. ఈ సందర్బంగా బీజేపీ లో చేరిన మంద శ్రీరామ్ మాట్లాడుతూ బీజేపీ పట్ల, దేశ రక్షణ లో ప్రధాని మోడీ తీసుకుంటున్న కఠిన నిర్ణయాలు నచ్చి, అలాగే మోడీ ప్రధాని అయిన తర్వాతనే భారత దేశం ప్రపంచ వ్యాప్తంగా అన్ని రంగాల్లో ముందుకు పోతుందని, ఇవన్నీ నచ్చి బీజేపీ పట్ల ఆకర్షతులమై తను, తనతో పాటు యువకులు, మహిళలు అందరమూ బారతీయ జనతా పార్టీ లో చేరామని అన్నారు అలాగే రాబోయే రోజుల్లో తన వంతుగా



భారతీయ జనతా పార్టీ అభివృద్ధి కి కృషి చేస్తానని అన్నారు. ఈ యొక్క కార్యక్రమం లో అధిక సంఖ్య లో యువకులు, మహిళలు పాల్గొన్నారు.

## పోరిక బలరాం నాయక్ ని భారీ మెజారిటీతో గెల్పించాలి.

### -రాహుల్ గాంధీ ప్రధాని కావడం ఖాయం.
### -ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య.

సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి
అక్షర విజేత, భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి:
బయ్యారం మండలం వినోబా నగర్ గ్రామపంచాయతీ ఉప్పలపాడు ఉమ్మడి గ్రామపంచాయతీ పరిధిలో జరిగిన ఎన్నికల ప్రచార కార్యక్రమానికి ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య పాల్గొన్నారు.మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ విజయాన్ని కాంక్షిస్తూ కార్నర్ మీటింగ్ జరిగింది రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపియడం ద్వారా దేశంలో రాష్ట్రంలో ఉన్న 30 లక్షల నిరుద్యోగుల కు ఉపాధి ఉద్యోగ అవకాశాలు



ఉన్నాయని ఎమ్మెల్యే కోరం కనకయ్య తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల కు ఇక సెలవులు-ముఖ్యంగా తల్లిదండ్రులు తీసుకోవలసిన జాగ్రత్తలు

మీ పిల్లల్ని చెరువులకు భావులకు ఈతకు పంపించకండి. మీరు వాడే బైక్స్ అసలు చేతికి ఇవ్వకండి. మీరు వాడే ఫోన్ కూడాఎక్కువగా మీ పిల్లలకి వడనివ్వకండి. స్నేహితులతో కలిసి దూర ప్రాంతాలకు పంపకండి. బయట ఎండలకు ఎక్కువగా తిరగనివ్వకండి. మిలో ఎవరికి విలు అయితే వారు ఇంట్లోనే పెట్టుకొని సాంప్రదాయాలకు అనుగుణంగా విలువలు గురించి మంచి జ్ఞానాన్ని అందించి మంచి బయట ఎండలకు ఎక్కువగా తిరగనివ్వకండి. మిలో



ఎవరికి విలు అయితే వారు ఇంట్లోనే పెట్టుకొని సాంప్రదాయాలకు అనుగుణంగా విలువలు గురించి మంచి జ్ఞానాన్ని అందించి మంచి విషయాలు తెలియజేయండి వాళ్లకు ఆటలు పాటలు మీరే నేరిపించండీ మీ పిల్లలపైన మీరు దృష్టి పెట్టాలి ప్రమాదం జరిగిన తర్వాత బాధపడడం కన్నా ముందే జాగ్రత్త పడితే మంచిది.....
ఇట్లు.. గద్వాల్ ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి గారు లి .మానవసేవయే మాధవసేవ

అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
SUBSCRIBE ENABLE NOTIFICATION
ప్రాంతీయం
విజేత
గురువారం ఏప్రిల్ 25,2024
హైదరాబాద్

## ఇంటర్ మీడియట్ ఫలితలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు అభినందించిన.... జెడ్పి చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల ఇంచార్జీ సరితమ్మ....



తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డ్ నిర్వహించిన పరీక్షలో ఈరోజు వెలువడిన ఫలితాలలో ఉత్తీర్ణులై ఉత్తమ సాధించిన గద్వాల నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న జూనియర్ కళాశాల విద్యార్థిని, విద్యార్థులకు జెడ్పి చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ అభినందనలు తెలిపారు... ఇలాగే మంచి నైపుణ్యాన్ని ప్రదర్శించి మనకు జన్మనిచ్చిన తల్లిదండ్రులకు,విద్యా బుద్ధులు నేర్పిన గురువులకు,మన ఊరికి మంచిపేరు తీసుకుని రావాలని సరితమ్మ ఆకాంక్షించారు.....

## కాంగ్రెస్ ను భారీ మెజార్టీతో గెలిపించండి



అక్షర విజేత, మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గం వేల్పూర్ మండలంలోని మోతే గ్రామంలో ఉపాధి హామీ కూలీలతో బుధవారం ప్రచారం ప్రారంభించారు. తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర విత్తన అభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి ఉపాధి హామీ కూలీలతో సమావేశం ఏర్పాటుచేసి ప్రచారం కొనసాగించారు. మతం పేరుతో బిజెపి, కులాల పేరుతో బిఆర్ఎస్ పార్టీ విభజించి పాలిస్తూ ప్రజలను చిన్న భిన్నం చేయడం కాకుండా రాష్ట్రాన్ని దివాలా తీసిన ఘనత మాజీ సీఎం కేసీఆర్ దే ఘనత అన్నారు. లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి జీవన్ రెడ్డిని బాజీ మెజారిటీతో గెలిపిస్తే, కేంద్రంతో మరిన్ని నిధులు తీసుకువచ్చి అన్ని గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తారని అన్నారు. కాంగ్రెస్ సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన ఉత్త హామీ పథకాలను ఎన్నికల అనంతరం అమలు చేసి చూపిస్తారని, ఇతర పార్టీల నాయకులు చేస్తున్న తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## యుపిఎస్సీ పరిక్షలో 938 ర్యాంకు సాధించిన ఎస్ ఎఫ్ ఎస్ విద్యార్దిని



నేలకొండపల్లి – అక్షర విజేత
యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యుపిఎస్సీ) పరిక్షలో నేలకొండపల్లి మండలం కొత్త కొత్తూరు లోని సేయింట్ ఫ్రాన్సిస్ స్కూల్ విద్యార్థిని రావూరి అలేఖ్య అత్యుత్తమ ప్రతిభ కనబర్చి 938 వ ర్యాంకు సాధించింది.కొత్త కొత్తూరు లోని సేయింట్ ఫ్రాన్సిస్ స్కూల్ విద్యార్థిని రావూరి అలేఖ్య అత్యుత్తమ ప్రతిభ కనబర్చి 938 వ ర్యాంకు సాధించింది. అలేఖ్య 2001-2002 సంవత్సరంలో ఎస్ ఎఫ్ ఎస్ లో విద్యను అభ్యసించింది. ఈ సందర్భంగా బుధవారం పాఠశాలలో విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. ప్రిన్సిపాల్ మిల్కీజోసెఫ్ మాట్లాడుతూ అలేఖ్య మొదటి నుంచి విద్యలో మంచి ప్రతిభ కనపర్చేదన్నారు. ప్రతి విద్యార్థి అలేఖ్య లాగ చదివి వారి కుటుంబానికి, పాఠశాలకు మంచి పేరు తేవాలన్నారు.పిన్సిపాల్ మిల్కీజోసెఫ్ మాట్లాడుతూ అలేఖ్య మొదటి నుంచి విద్యలో మంచి ప్రతిభ కనపర్చేదన్నారు. ప్రతి విద్యార్థి అలేఖ్య లాగ చదివి వారి కుటుంబానికి, పాఠశాలకు మంచి పేరు తేవాలన్నారు.

## విజయానికి చురుకుగా ప్రచారం చేపట్టిన బిజెపి ఎంపీటీసీ



అక్షర విజేత, మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ మండలంలోని సుంకేట్ గ్రామంలో గత నాలుగైదు రోజుల సుంకేట్ బిజెపి ఎంపీటీసీ ప్రసాద్ ప్రతిరోజు ఉదయం, సాయంత్రం తన అనుచరులతో ఇంటింటికి తిరుగుతూ బిజెపి జిల్లా లోక్సభ అభ్యర్థి ధర్మపురి అరవింద్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రచారం కొన సాగిస్తున్నారు. మోడీ ప్రతి ఇంటికి 28 పథకాలు ప్రతి ఒక్కరికి ఉపయోగపడేలా అమలు చేసినప్పటికీ, గత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మన రాష్ట్రంలో అమలు చేయకపోవడం, అదేవిధంగా కాంగ్రెస్ సీఎం రేవంత్ రెడ్డి కూడా మోడీ చేపట్టి అమలుచేసిన పథకాలను ప్రజలకు అందించకుండా మోసం చేశారని, బిజెపికి ప్రజల్లో మంచి పేరు ప్రతిష్టలు వస్తాయని దీంతో ఇప్పటివరకు అమలు చేయలేదని ఆరోపించారు. ఈసారి జరిగే లోక్సభ ఎన్నికల్లో బిజెపి దేశవ్యాప్తంగా భారీ మెజార్టీతో గెలుస్తుందని, ప్రధానిమోడీ చేపట్టిన ప్రతి పథకాన్ని ప్రతి ఇంటికి అందించేలా జిల్లా ఎంపీ ధర్మపురి అరవింద్ స్వయంగా కృషి చేస్తారని ఎంపీటీసీ ప్రసాద్ ప్రచారం చేస్తూ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. ఎంపీ ధర్మపురి అరవింద్ ఇచ్చిన మాట మేరకు రైతుల అభివృద్ధికై స్పైస్ బోర్డ్, ఏర్పాటు చేయడం చేశారని, అదేవిధంగా పసుపుబోర్డు ఏర్పాటుకు ప్రధాని స్వయంగా జిల్లాలో ఏర్పాటు చేసేందుకు హామీ నిచ్చారని ఆయన పేర్కొన్నారు. ఈసారి ఎంపీ ధర్మపురి అరవింద్ లోక్సభ అభ్యర్థిగా గెలవగానే ఆర్మూర్ పరిసరాల ప్రాంతాల్లోనే పసుపు బోర్డు ఏర్పాటు చేసి, పసుపుతో పాటు రైతులు పండిస్తున్న ప్రతి పంటకు గిట్టుబాటు ధర వచ్చేలా కృషి చేస్తారని ఆయన పేర్కొన్నారు. స్పైస్, పసుపు బోర్డు ఏర్పడుతూ చేయడం వల్ల రైతులకు ఎన్నడు లేని విధంగా గిట్టుబాటు ధర అందిందన్నారు. అదే టిఆర్ఎస్ ప్రభుత్వంలో పంటలు కొనుగోలు చేసే ప్రైవేటు వ్యాపారుల నుండి కమిషన్లు తీసుకుంటూ రైతులకు గిట్టుబాటు ధర రాకుండా చేశారని ఆయన ఆరోపించారు. బిజెపికి పట్టం కట్టండి, ఇప్పుడు తాము పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లభించేలా ఎంపీ ధర్మపురి అరవింద్ కృషి చేస్తారని, అంతేకాకుండా ప్రధానిమోడీ అమలు చేసిన 28 పథకాలను ప్రతి కుటుంబానికి అందించేలా కృషి చేస్తారని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## ఆడపిల్లా వివాహానికి ఆర్ధిక సహాయం అంధిచిన మ్యాకల కనకయ్య ముదిరాజ్





అక్షర విజేత గజ్వేల్ :-(మార్కుక్ )
మార్కుక్ మండలం పాములపర్తి గ్రామానికి చెందిన బొమ్మ నాగమణి కొమురయ్య దంపతుల కూతురు హారిక వివాహానికి 5.000 రూపాయలు,మరియు అదే గ్రామానికి చెందిన తలారి సత్తమ్మ మల్లేష్ కూతురు సౌందర్య వివాహానికి 5.000 రూపాయలు రూపాయలు ఇద్దరి కుటుంబాలకు చెరో ఐదువేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసిన సిద్దిపేట జిల్లా ముదిరాజ్ సంఘం ఉపాధ్యక్షులు, మార్కుక్ మండల్ బి ఆర్ యస్ పార్టీ బి సి సెల్ అధ్యక్షులు మ్యాకల కనకయ్య ముదిరాజ్. ఆర్థిక సాయం చేసి తమ మానవత్వం చాటుకున్నారు. మ్యాకల కనకయ్య మాట్లాడుతూ పేదలకు సహాయం చెయ్యడంలో చాలా సంతోషంగా ఉంటుందని అన్నారు . వారితో పటు చెక్కల నర్సింలు, చాకలి ఇంద్రయ్య,యాదగిరి, మహేష్ ,రమేష్,నర్సింలు,దితరులు ఉన్నారు

## తిమ్మాపూర్ తాజా మాజీ ఉప సర్పంచ్ కాంగ్రెస్ పార్టీలో చేరిక




అక్షర విజేత, మోర్తాడ్ :
మోర్తాడ్ మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన తాజా మాజీ ఉపసర్పంచ్ లచ్చల గంగారెడ్డి బుధవారం రోజున టిఆర్ఎస్ పార్టీని వదిలి బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ లోకి తిరిగి ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. ఆయనకు ముత్యాల సునీల్ కుమార్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముత్యాల రాములు, మోర్తాడు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పుప్పల అశోక్, గ్రామ శాఖ అధ్యక్షుడు కుంట శ్రీను, మారోడి సురేష్, రొక్కం మురళి శివశంకర్, వెంకటేష్, మోర్తాడ్ గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు అశోక్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## ఐఏఎస్ సాధించిన అఖిల్ ను సత్కరించిన కాలనీవాసులు



అక్షర విజేత కొండపాక
కొండపాక గ్రామానికి చెందిన బుద్ధి అఖిల్ ఐఏఎస్ లో ర్యాంకు సాధించడంతో ఆ కాలనీవాసుల్లో ఆనందం వెల్లి విరుస్తుంది. తమ కళ్ళ ముందు పెరిగిన పిల్లగాడు కలెక్టర్ కాబోతున్నాడని ఆనందం వారి మాటల్లో వ్యక్తం అవుతుంది. ఢిల్లీ నుంచి వచ్చిన అఖిల్ నివాసముంటున్న కొండపాకలోని క్రాంతి నగర్ లో కాలనీవాసులు కలిసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయులు యాదవ్, మాజీ వార్డు సభ్యులు జంజరపు నరసింహులు, ఎండి షఫీ ,ఈరబోయిన నర్సింహులు, కరుణాకర్ ,దుబ్బుల సత్తయ్య, రవీందర్ ,పరుశరాములు గౌడ్, మల్లేశం ,రమేష్ ,విష్ణుమూర్తి తదితరులు పాల్గొన్నారు

## ఏలేటి మల్లికార్జున్ రెడ్డి సుడిగాలి పర్యటన



అక్షర విజేత మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గంలో గల పలు మండలాల్లో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాల్కొండ ఇంచార్జీ నాయకులు ఏలేటి మల్లికార్జునరెడ్డి బుధవారం సుడిగాలి పర్యటన చేపట్టారు. లోక్సభ ఎన్నికల నేపథ్యంలో భీంగల్ మండలం బాబాపూర్ గ్రామంలో సోము నవ తేజ్ వారి వివాహాన్నికి విచ్చేసి వివాహ్ వేడుకలను తిలకించి నూతన వధూవరులను ఆశీర్వదించారు. అదే భీంగల్ మండలం పూరానిపేట గ్రామానికి చెందిన ఆరెపల్లి రాజన్న కుమారుని వివాహానికి విచ్చేసి నూతన వధూవరులను ఆశీర్వదించారు. వేల్పూర్ మండలం లక్కూర గ్రామానికి చెందిన ఉమ్మిడ మల్లికార్జున కుటుంబ సభ్యులు నూతన గృహప్రవేశ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి వారి కుటుంబ సభ్యులకు నూతన గృహప్రవేశ శుభాకాంక్షలు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాల్కొండ బిజెపి ఇన్చార్జి నాయకులు ఏలేటి మల్లికార్జునరెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన వెంట ఆయా మండలాల, గ్రామాల బిజెపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వధించిన: పెబ్బేటి రామచంద్రారెడ్డి




అక్షర విజేత చిన్నంబావి
చిన్నంబావి మండలం బెక్కెం గ్రామానికి చెందిన బాలు గారి ఆహ్వానం మేరకు గుమ్మడం గ్రామంలో జరిగిన వారి చెల్లెలు మానస మల్లేష్ ల వివాహ వేడుకల్లో పాల్గొన్నారు.చిన్నంబావి మండలం వెల్లగొండ గ్రామానికి చెందిన కావాలి వెంకటస్వామి గారి ఆహ్వానం మేరకు కొత్తకోట శివగార్డెన్ పంక్షన్ హాల్లో జరిగిన వారి కూతురు వాణి యోగేష్ కుమార్ ల వివాహ వేడుకలలో పాల్గొని నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించినారు.చిన్నంబావి మండలం లక్ష్మిపల్లి గ్రామానికి చెందిన లలితమ్మ ధర్గయ్య దంపతుల ఆహ్వానం మేరకు గోవర్ధన్ పావనీల వివాహ వేడుకలల్లో పాల్గొన్నారు.వనపర్తి జిల్లా కేంద్రానికి చెందిన కావలి జయమ్మ రవీందర్ యాదవ్ దంపతుల ఆహ్వానం మేరకు వనపర్తి జిల్లా కేంద్రంలో పద్మావతి శ్రీనివాస గార్డెన్ లో జరిగిన వారి కుమారుడు శరత్ చంద్ర శిరీష ల వివాహ వేడుకలలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు అనుచరులు,పెబ్బేటి రామచంద్రారెడ్డి,ఇటిక్యాల కృష్ణప్రసాద్ యాదవ్,జంగ బిచుపల్లి యాదవ్,వడ్డెమాన్ బిచ్చన్న,శేఖర్ యాదవ్,కంది రవి,తదితరులు ఆశీర్వదించారు.





# ఇంటర్ లో మోడల్ స్కూల్ విద్యార్థులు 71 శాతం ఉత్తీర్ణత



అక్షర విజేత కొండపాక
కొండపాక మోడల్ స్కూల్ లో ఇంటర్ సెకండియర్ ఫలితాల్లో 71శాతం ఉత్తీర్ణత సాధించారని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ వన్నీసా తెలిపారు . సెకండ్ ఇయర్ లో బి. గీత ఎంపీసీ విభాగంలో 974 మార్కులు సాధించి కాలేజీ టాపర్ గా నిలిచినట్టు తెలిపారు. ఎంపీసీలో ఎం ప్రకాష్ కు 949 మార్కులతో ద్వితీయ, నీల్ల ప్రవళిక 930 మార్కులతో తృతీయ స్థానం నిలిచిందన్నారు. అలాగే ఫస్ట్ ఇయర్ ఫలితాల్లో 63 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు పేర్కొన్నారు. ఎర్ర నికిత ఎంపీసీలో 432 మార్కులతో ప్రథమ స్థానం, బైపీసీలో 415 మార్కులు సాధించిన అర్చన ద్వితీయ స్థానం, జయశ్రీ అనే విద్యార్థిని ఎంఈసీ లో 364 మార్కులు సాధించి తృతీయ స్థానంలో ఉందని తెలిపారు.

# మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీలో చేరిక




అక్షర విజేత, మోర్తాడ్ : బాల్కొండ మండలం వన్నెల్ బి గ్రామ తాజా మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీ నాగులపల్లి భూదేవి-కిషన్ బుధవారం రోజున బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ తిరిగి తమ గూటికి చేరుకున్నారు. కాంగ్రెస్ పార్టీలో తిరిగి గూటికి చేరుకున్న ప్రజాప్రతినిధులకు పార్టీ కండువా లు కప్పి, సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా నియోజకవర్గం ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం ఉంటుందని ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు దేవేందర్, రఘుపతి, రాజు, సంతోష్, రాజేందర్ రాజేష్, విటల్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బుధవారం రోజున 18 నామినేషన్లు



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి
: పార్లమెంటు ఎన్నికల నామినేషన్ల ప్రక్రియలో భాగంగా నిజామాబాద్ లోక్ సభ నియోజకవర్గ స్థానానికి బుధవారం పద్దెనిమిది (18) నామినేషన్లు దాఖలు అయ్యాయని రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తెలిపారు. భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) అభ్యర్థిగా బాజిరెడ్డి గోవర్ధన్ నాల్గవ సెట్ నామినేషన్, భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా (బీజేపీ) అరవింద్ ధర్మపురి మూడవ సెట్ నామినేషన్, కాంగ్రెస్ అభ్యర్థిగా టి.జీవన్ రెడ్డి నాలుగు సెట్ల నామినేషన్ పత్రాలు సమర్పించారని అన్నారు. స్వతంత్ర అభ్యర్థి ఆరె రాజేందర్ మూడవ సెట్ నామినేషన్ వేశారని, జి.సాయికృష్ణ మూర్తి యుగ తులసి పార్టీ అభ్యర్థిగా నామినేషన్ పత్రాలు దాఖలు చేశారని వివరించారు. అలాగే, స్వతంత్ర అభ్యర్థులుగా కొండూరు గంగాధర్, పోతు నవీన్, దేశబోయిన లక్ష్మీనారాయణ, చెంచుల అశోక్, ఇండియా ప్రజా బంధు పార్టీ అభ్యర్థిగా మొగిలి రాజ్ కుమార్, పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా అభ్యర్థిగా పానుగంటి రజిత వాణి, ప్రజాసేన పార్టీ అభ్యర్థిగా పోతు నాగార్జున్ ఒక సెట్ చొప్పున, స్వతంత్ర అభ్యర్థిగా ముత్యం రఘు రెండు సెట్ల నామినేషన్లు సమర్పించారని తెలిపారు. ఆలిండియా నేషనల్ పార్టీ అభ్యర్థిగా ఎం.డీ.షాహెద్ ఖాన్ రెండవ సెట్ నామినేషన్ దాఖలు చేశారని వివరించారు. కాగా, నిజామాబాద్ పార్లమెంటు నియోజకవర్గ స్థానానికి ఇప్పటివరకు 33 మంది అభ్యర్థులు మొత్తం 62 నామినేషన్లు దాఖలు చేశారని రిటర్నింగ్ అధికారి రాజీవ్ గాంధీ హనుమంతు తెలిపారు.

# అమిత్ షా పబ్లిక్ మీటింగ్ విజయవంతం చేయాలి మర్కుక్ మండల బిజెపి అధ్యక్షులు సాయి రెడ్డి రాంరెడ్డి



అక్షర విజేత గజ్వేల్ :-(మార్కుక్ )
సిద్దిపేట జిల్లాలో గురువారం నిర్వహించనున్న పబ్లిక్ మీటింగ్ కు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ముఖ్యఅతిథిగా వస్తున్నందున,మర్కూక్ మండల కేంద్రము లో గల అన్ని గ్రామాల బూత్ అధ్యక్షులు మరియు శక్తి కేంద్ర ఇన్చార్జులకి ప్రత్యేకంగా ఉదయం మీటింగ్ ఏర్పాటు చేయడం జరుగుతుంది.కార్యకర్తలకు భూత్ ఇంచార్జ్ లకు దిశ నిర్దేశం మరియు పార్టీ అంతర్గత ముఖ్యాంశాల గురించి చర్చా జరుపబడును కాబట్టి తప్పకుండా అందరూ హాజరు కవలసిందిగా కోరారు. గురువారం ఉదయం 10:30 నిమిషాలకు మర్కుక్ మండల కేంద్రానికి రాగలరని మర్కుక్ మండల బిజెపి అధ్యక్షుడు సాయి రెడ్డి రాంరెడ్డి తెలియజేశారు.సిద్దిపేటలో నిర్వహించనున్న కేంద్ర హోంమంత్రి అమిత్ షా సభకు ప్రతి కార్యకర్త తరలిరావాలని మెదక్ బిజెపి అభ్యర్థి రఘునందన్ రావు గెలుపే లక్ష్యంగా సభను విజయవంతం చేయగలరని కోరారు.

# ఫిర్యాదులు, సూచనలకై పరిశీలకులను సంప్రదించవచ్చు



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతనిధి : నిజామాబాద్ పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని ఎన్నికల అంశాలకు సంబంధించి ప్రజలు, ప్రజాప్రతినిధులు, ఆయా పార్టీలు, అభ్యర్థులు ఎన్నికల పరిశీలకులకు ఫిర్యాదులు, సూచనలు చేయవచ్చని ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సూచించారు. సాధారణ పరిశీలకులుగా ఎలిస్ వజ్ ఆర్, ఐ.ఏ.ఎస్ (2005 బ్యాచ్) వ్యవహరిస్తున్నారని తెలిపారు. నిజామాబాద్ పార్లమెంటు సెగ్మెంట్ పరిధిలోని ఎన్నికల సంబంధిత అంశాలపై ఫిర్యాదులు చేయదలచిన వారు జనరల్ అబ్జర్వర్ ను సెల్ నెంబర్ 8985340522 ద్వారా సంప్రదించవచ్చని, నిజామాబాద్ రోడ్లు భవనాల శాఖ అతిథి గృహంలో ప్రతిరోజూ ఉదయం 9.30 నుండి 11.00 గంటల మధ్యన నేరుగా కలిసి ఫిర్యాదులు, సూచనలు అందజేయవవచ్చని సూచించారు. అదేవిధంగా, వ్యయ పరిశీలకులుగా డీ.ఎం.నెప్జీ, ఐ.ఆర్.ఎస్ (2015 బ్యాచ్) వ్యవహరిస్తున్నారని, సెల్ నెంబర్ 8985341588 ద్వారా అబ్జర్వర్ ను సంప్రదించవవచ్చని కలెక్టర్ సూచించారు. వ్యయ



పరిశీలకులను నిజామాబాద్ రోడ్లు భవనాల శాఖ అతిథి గృహంలో ప్రతిరోజూ సాయంత్రం 5.00 నుండి 6.00 గంటల మధ్యన నేరుగా కూడా కలిసి ఫిర్యాదులు, సూచనలు చేయవచ్చని తెలిపారు. ఎన్నికల ప్రక్రియ పూర్తి అయ్యేంత వరకు అబ్జర్వర్లు పార్లమెంటు నియోజకవర్గంలో అందుబాటులో ఉండి ఎన్నికల సంబంధిత అంశాలను పరిశీలిస్తారని, సెలవు దినాలలో మినహాయించి మిగితా అన్ని రోజులలో నిర్ణీత సమయాలలో పరిశీలకులను సంప్రదించవచ్చని అన్నారు

**ఎన్నికల పరిశీలకులకు స్వాగతం పలికిన కలెక్టర్, సీ.పీ...**

కాగా, పార్లమెంటు ఎన్నికల సందర్భంగా జిల్లా కేంద్రానికి చేరుకున్న నిజామాబాద్ లోక్ సభ నియోజకవర్గ సాధారణ ఎన్నికల పరిశీలకులు ఎలిస్ వజ్ ఆర్ ను రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, నగరపాలక సంస్థ కమిషనర్ మకరంద్ ఇతర జిల్లా అధికారులు బుధవారం ఉదయం నిజామాబాద్ రోడ్లు,భవనాల శాఖ అతిథి గృహంలో కలిసి పూల బొకేలు అందించి స్వాగతం పలికారు. నిజామాబాద్ అర్బన్, నిజామాబాద్ రూరల్, బోధన్, ఆర్మూర్, బాల్కొండ, కోరుట్ల, జగిత్యాల అసెంబ్లీ సెగ్మెంట్లతో కూడిన నిజామాబాద్ పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో లోక్ సభ ఎన్నికల నిర్వహణకై కొనసాగుతున్న ఏర్పాట్ల గురించి అబ్జర్వర్ కు కలెక్టర్ క్లుప్తంగా వివరించారు. జిల్లా ఎన్నికల యంత్రాంగం ఆధ్వర్యంలో చేపట్టిన చర్యల గురించి తెలియజేశారు. కలెక్టర్ వెంట జిల్లా ఎన్నికల వ్యయ కమిటీ నోడల్ అధికారి పాపయ్య, ఎస్సీ కార్పొరేషన్ ఈ.డీ రమేష్ తదితరులు ఉన్నారు.

# కొమురవెల్లి చుట్టుపక్కల గ్రామాలకు పోవు రోడ్లను మరమత్తులు చేయాలని ఎంఆర్ఓ కు వినతి




అక్షర విజేత, కొమురవెల్లి: సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండల కేంద్రంలో ప్రమాదాలకు నిలయంగా మారిన కొమురవెల్లి నుండి రామ్ సాగర్ మీదుగా చేర్యాలకు పోయే రోడ్డు అయినాపూర్ నుండి తపాస్ పల్లి కి పోయే రోడ్డు గుంతలు పడ్డ తారు రోడ్లను వెంటనే గుంతలు పూడ్చాలని గురువన్నపేట నుండి కుకునూరుపల్లి కి తారు రోడ్డు పోయాలని అయినాపూర్ లో రోడ్డుపై పడ్డ గుంతలను పూడ్చాలని సిపిఎం పార్టీ కొమురవెల్లి మండల కమిటీ బుధవారం రోజున కొమురవెల్లి తహసీల్దార్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.

# వాహనాల తనిఖీలో అరవై వేలు సీజ్ చేసిన కొమురవెల్లి ఎస్ఐ నాగరాజు




అక్షర విజేత, కొమురవెల్లి:
సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండలం ఎస్ఐ పోలీస్ సిబ్బందితో కలసి బుధవారం రోజున ఉదయం తెల్లవారుజామున రసులాబాద్ గ్రామ శివారులో సర్ప్రైజ్ వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా శ్రీకాంత్ రెడ్డి గ్రామం కిష్టంపేట తన కారులో ఎలాంటి ఆధారాలు లేకుండా అరవైవేల రూపాయలు ఉండగా సీజ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కొము రవెల్లి ఎస్ఐ నాగరాజు మాట్లాడుతూ పోలీస్ కమిషనర్ మేడం ఆదేశానుసారం లోక్ సభ ఎన్నికల సందర్భంగా సర్ప్రైజ్ వాహనాల తనిఖీ నిర్వహించడం జరుగుతుంది. 50 వేల కంటే ఎక్కువ డబ్బులు తీసుకొని వెళ్లేటప్పుడు వాటికి సంబంధించిన పత్రాలు దగ్గర ఉంచుకోవాలని సూచించారు.

# మెదక్ లో నీలం మధు అఖండ విజయం ఖాయం దయ్యాల యాదగిరి



అక్షర విజేత గజ్వేల్ :-
కాంగ్రెస్ పార్టీ తోనే అన్ని వర్గాల ప్రజలకు మేలు కలుగుతుందని, రాబోయే ఎంపీ ఎన్నికల్లో నీలం మధు అఖండ విజయం ఖాయమని దయ్యాల యాదగిరి అన్నారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో బుదవారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ ఎస్సీ సెల్ సీనియర్ నాయకుడు గజ్వేల్ ప్రజ్ఞాపూర్ ఫస్ట్ వార్డ్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి దయ్యాల యాదగిరి మాట్లాడుతూ రాబోయే ఎంపీ ఎన్నికల్లో మెదక్ ఎంపీ గా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు అఖండ విజయం ఖాయమని కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాల అభివృద్ధి సాధ్యమని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు దశలు వారిగా కాంగ్రెస్ పార్టీ నెరవేర్చుతుందని ప్రజలు కాంగ్రెస్ పార్టీ వైపే ఉన్నారని బిఆర్ఎస్ పార్టీ, బిజెపి పార్టీ వారి మాటలు నమ్మే స్థితిలో ప్రజలు లేరని అన్నారు గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు.

## పేదింటి ఆడబిడ్డ పెళ్లికి పెద్దన్నయ్య ఐ పుస్తె మట్టెలు అందజేయించిన సంఘ సేవకులు!!

## జెడ్పీటిసి పబ్బ మహేష్ గుప్తా!!



అక్షర విజేత ,శివంపేట.
శివంపేట మండల కేంద్రంలోని పెద్దగోని భాస్కర్ స్వరూప గర్ల కుమార్తె వివాహానికి మెదక్ జిల్లా ఆర్థిక ప్రణాళిక సభ్యులు ప్రముఖ సంఘ సేవకులు, శివంపేట మండల జడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా సొంత నిధుల నుండి శివంపేట తాజా మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్ చేతుల మీదుగా పుస్తె మెట్టెలు మరియు 5000 రూపాయలు అందజేయించారు. ఈ కార్యక్రమంలో బాసంపల్లి రామా గౌడ్ , పెద్దగోని హరి శంకర్ గౌడ్ , దొడ్లే అశోక్ , పంబాల భూమేష్ , నటరాజ్ గౌడ్ , బసంపల్లి సుదర్శన్ గౌడ్ , ఈసారపు శోభన్ గౌడ్ , కొత్తపేట లక్ష్మీనారాయణ గౌడ్, మరియు పబ్బ మహేష్ గుప్త యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## యువత నాణ్యమైన సేవలతో వ్యాపార అభివృద్ధి ఉపాధి



అక్షర విజేత మరిపెడ:-
యువత నాణ్యమైన సేవలతో వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకోవాలని మాజీ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్ అన్నారు. బుధవారం ఆయన మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం రాంపురం గ్రామంలో బందు వీరన్న, వెంకటలక్ష్మి దంపతులు నూతనంగా ఏర్పాటు చేసి చరణ్ టెంట్ హౌసు ప్రారంభించారు. ఈ సందర్భంగా రెడ్యానాయక్ మాట్లాడుతూ యువత స్వయం ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకొని ఆర్థిక పరిపుష్టి సాధించాలన్నారు. నాణ్యమైన సేవలతో వినియోగదారుల మన్ననలు పొందుతూ వ్యాపారాభివృద్ధి చేసుకోవాలని తెలిపారు. నేటియువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ స్వయం ఉపాధి మార్గాలపై దృష్టి సారించి ఆర్థికంగా రాణించాలన్నారు. యువత ఉద్యోగాల కోసం నిరీక్షిస్తూ సమయాన్ని వృథా చేసుకోకుండా స్వయం ఉపాధి రంగాల్లో రాణించాలని సూచించారు. ఉపాధి పొందడంతో పాటు మరో నలుగురికి ఉపాధి చూపించినవారు అవుతారని తెలిపారు. ఎవ్వరో వస్తారని, ఏదో చేస్తారని ఎదురు చూడకుండా, ఆశించకుండా తన కాళ్లపై తానునిలబడేందుకు స్వయం ఉపాధి రంగాలను ఎంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి కొమ్ము నరేష్, నాయకులు కొమ్ము చంద్రశేఖర్, గ్రామపార్టీ అధ్యక్షుడు బందు పరశురాములు, రాంపెల్లి నాగన్న, మాద్గుల సోమయ్య, దూడపాక వెంకన్న, డి. సత్యనారాయణరెడ్డి, వెంకటరెడ్డి, చింత వెంకన్న, బి. వెంకన్న, ఎస్. మల్లయ్య, కొమ్ము అవిలయ్య, జానీ, ఇద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో సత్తా చాటిన బాన్సువాడ సాయి కీర్తి కళాశాల..





అక్షర విజేత కామారెడ్డి బ్యూరో
బుధవారం విడుదల చేసిన ఇంటర్ ఫలితాల్లో బాన్సువాడలోని సాయి కీర్తి జూనియర్ కళాశాల సత్తా చాటింది. రాష్ట్రస్థాయి ర్యాంక్ నుంచి జిల్లా స్థాయి, డివిజన్ స్థాయి ర్యాంకులు సాధించారు. బైపిసి ఐ లో పి అనిల్ కుమార్ 435/440 మార్కులతో రాష్ట్ర స్థాయిలో నాలుగవ స్థానం జిల్లాలో మొదటి స్థానం సాధించారు. సీఈసీ ఐ లో ముస్కాన్ ఖాన్ 470/500 మార్కులు సాధించి బాన్సువాడ డివిజన్లోని ప్రథమ స్థాయిలో నిలిచారు. హెచ్ ఈ సి లో కే బాలమణి 470/500 మార్కులు సాధించి బాన్సువాడ డివిజన్ లోని ప్రథమ స్థాయిలో నిలిచారు. ఎంపీసీ ఐ లో ఇఫ్రా అంజన్ 411/470 మార్పులు సాధించి కళాశాలకు ప్రథమ స్థాయిలో నిలిచారు. బుడవార్ గంగాధర్ 450/500 మార్కులు సాధించి జిల్లా స్థాయిలో ప్రథమ స్థాయిలో నిలిచారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు డైరెక్టర్, ప్రిన్సిపల్, అధ్యాపకులు అభినందించారు

# వైద్యులు దేవునితో సమానం

## సరిత చిన్న పిల్లల హాస్పటల్ ను ప్రారంభించిన అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్






అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి
వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని గాంధీ కాలనీలో సరిత చిన్న పిల్లల హాస్పిటల్ పేరుతో నూతనంగా బిజేఆర్ చౌరస్తా నుంచి బస్టాండ్ కు వెళ్లే ప్రధాన రహదారిపై బుధవారం తెలంగాణ శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ సరిత చిన్న పిల్లల ఆస్పత్రిని వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రమేష్ తమ్మలి కుటుంబ సభ్యులతో కలిసి రిబ్బన్ కట్ చేసి హాస్పిటల్ ప్రారంభోత్సవం చేశారు. తమ్మలి కుటుంబ సభ్యులు చిన్న పిల్లల హాస్పిటల్ లో ఏర్పాటు చేసిన లక్ష్మీ పూజ వేద పండితులు మంత్రోచ్చారణతో నిర్వహించారు. లక్ష్మ పూజ కార్యక్రమంలో పాల్గొని తీర్థప్రసాదాలను స్వీకరించారు. అనంతరం డాక్టర్ సరిత మాట్లాడుతూ తమ ఆసుపత్రిలో అప్పుడే పుట్టిన బిడ్డ నుంచి18 ఏళ్ల వయసు వరకు అత్యాధునిక వైద్య పరికరాలతో వైద్య సేవలు అందించనున్నామన్నారు. చిన్నారుల ఆరోగ్యం, శ్రేయస్సు కోసం ప్రాథమిక, తృతీయ, పీరియాట్రిక్ కేసులను నిర్ధారించడంతోపాటు వారికి సమర్థవంతంగా అత్యుత్తమ నైపుణ్యాలతో చికిత్స అందించడంలో నేను చిన్న పిల్లలకు హాస్పిటల్ లో 24 గంటలు అంకితభావంతో కృషి చేస్తామన్నారు. అయితే ప్రస్తుత పరిస్థితుల అదృష్ట మరింత పెద్ద సంఖ్యలో చిన్నపిల్లలకు అసాధారణమైన వైద్య సంరక్షణను అందించాలనే ఉద్దేశంతో ఈ హాస్పిటల్ ను ఏర్పాటు చేయడం జరిగిందని ఆమె అన్నారు. ప్రస్తుతం పది పడకల సామర్థ్యంతో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మా ఆస్పత్రిలో చిన్నపిల్లలకు మెరుగైన మౌలిక సదుపాయలతో రోగుల స్వస్థత ప్రయాణి మెరుగుపరచడానికి చికిత్స విధానాలలో అధునాతన టెక్నాలజీ వినూత్న పద్ధతులను పాటిస్తూ సామాజికంగా తమ సేవలను చిన్నపిల్లలకు అందించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. మారుమూల ప్రాంతాలలో ఉండే వారికి ఆర్థిక వెనుకబడిన వారి పిల్లలకు సేవలందించే లక్ష్యంతో వైద్యం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు బంధుమిత్రులు రక్తసంబంధీకులు కాలనీవాసులు నాయకులు పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## స్టేట్ ఫస్ట్ ర్యాంకులతో విజయ దుంధుబి మోగించిన ఎస్.ఆర్ విద్యార్థులు

**-ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీలో బైరి శ్రీనిధి 468 మార్కులు**

**-ఇంటర్ ప్రథమ సంవత్సరం బైపీసీలో రాథోడ్ స్నేహ 438 మార్కులు**




అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : ఇంటర్ ప్రథమ సంవత్సరం ఎంపీసీ విభాగంలో బైరి శ్రీనిధి 468 మార్కులతో స్టేట్ ఫస్ట్ ర్యాంకు సాధించిందని, ఏ. శ్రీ నిత్య 467, యేసుప్రియ 467, కే. అమూల్య 467, పి. సాయి శ్రీ 467, నవదుర్గ 467, శ్రీ చరణ్ 467, ఎం. వైష్ణవి 467, శ్రీ రిత్విక్ 467, డి. అక్షర ఇలా తొమ్మిది మంది విద్యార్థులు 470 మార్కులకు వారు 467 మార్కులు సాధించాలని తెలిపారు. 466 మార్కులు 18 మంది విద్యార్థులు, 465 మార్కులు 12 మంది విద్యార్థులు, 465 మార్కులు సాధించిన 40 మంది విద్యార్థులు సాధించారని తెలిపారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం బైపీసీ విభాగంలో రాథోడ్ స్నేహ 438 మార్కులతో స్టేట్ ఫస్ట్ ర్యాంకు సాధించింది. టీ ఫాతిమా 436, ఏం నిత్యశ్రీ 436, దుర్గా 436, డి వైష్ణవి 436, ఇలా నలుగురు విద్యార్థులు 436 మార్కులతో అత్యుత్తమ ప్రతిభ కనబరిచారని, కే. రెడ్డి 435 మార్కులు సాధించారని అన్నారు. 430 ఆపై మార్కులు సాధించిన విద్యార్థులు 14 మంది విద్యార్థులు అని తెలిపారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగంలో 1000 మార్కులకు గాను 990 మార్కులు తో టాప్ ర్యాంకు సాధించాలని, 980 మార్కులతో 43మంది విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించారని తెలిపారు. ఇట్టి ఫలితాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు బుధవారం ఎస్ ఆర్ కళాశాల గంగస్తాన్ క్యాంపస్ లో అభినందన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. సీనియర్ అధ్యపకులచే విద్య బోధన అందిస్తూ వీక్లీ టెస్ట్ లు నిర్వహించడం సందేహాలను నివృత్తి చేయడం వల్లే స్టేట్ ర్యాంకులు సాధించామని విద్యార్థులు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీజీఎం గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థులకు అత్యుత్తమ ఫలితాలు సాధించే విధంగా అకాడమీ క్యాలెండర్ రూపొందించి సీనియర్ అధ్యాపకులచే విద్య బోధన చేయించి, వీక్లీ టెస్ట్ లు నిర్వహించడంతోపాటు సందేహాలను వివక్తి చేస్తూ నిరంతర పర్యవేక్షణ చేయడం వల్లనే రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించడం సాధ్యమైందన్నారు. రాబోవు జేఈ మెయిన్ మరియు జేఈఈ అడ్వాన్స్ ఫలితాలలో కూడా ఎస్సార్ నిజాంబాద్ విద్యార్థులు విజయకేతనం ఎగరవేస్తారని అన్నారు. ఈ సంవత్సరం జరిగే నీట్ ఎంట్రెన్స్ ఎగ్జామ్ లో ఎస్సార్ నిజామాబాద్ విద్యార్థులు జాతీయ స్థాయి ర్యాంకులు సాధించే విధంగా కోచింగ్ ఇవ్వడం జరుగుతుందా అన్నారు. కార్యక్రమంలో జోనల్ ఇంచార్జీ శ్రీకాంత్ మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా కాలేజీను ఆదరిస్తున్న తల్లితండ్రులకు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. తమ సంస్థపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా రాబోవు రోజుల్లో జాతీయ, రాష్ట్రస్థాయి పోటీ పరీక్షలలో మంచి ర్యాంక్ లు సాధిస్తామన్నారు.

## ఇంటర్మీడియట్ ఫలితాలలో నారాయణ కళాశాల విజయభేరి రాష్ట్రస్థాయిలో మూడవ ర్యాంక్



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : ఇంటర్మీడియట్ ఫలితాలలో నారాయణ విజయభేరి మోగించింది. బుధవారం ప్రకటించిన తెలంగాణ ఇంటర్మీడియట్ ఏప్రిల్ 2024 రెండవ సంవత్సరం ఫలితాలలో నిజామాబాద్ నారాయణ జూనియర్ కాలేజ్ విద్యార్థి జూనియర్ ఇంటర్ లో 470 మార్కులకు గాను 467 మార్కులతో నారా మాధవి, నాగశ్రావ్య (హాల్ టికెట్ నెంబర్ 2545103732) రాష్ట్ర స్థాయిలో మూడవ ర్యాంక్ పొంది నిజామాబాద్ జిల్లా మొదటి ర్యాంక్ సాధించింది. నిజామాబాద్ ఖ్యాతిని తెలంగాణకి నారాయణ జూనియర్ కాలేజీకి గర్వకారణమని నారాయణ విద్యాసంస్థ నిజామాబాద్ ప్రిన్సిపాల్ కుంట లక్ష్మారెడ్డి, ఏవో మేదరి శేఖర్, కోర్ డీన్ యు.వి ప్రసాద్, జిఎం కాట్రగడ్డ శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఇటీవల విడుదలైన 2024 జేఈ మెయిన్, సెషన్ వన్ ఫలితాలలో కూడా నారాయణ 99.62 శాతం మద్రి హర్ష జిల్లాలో మొదటి స్థానంతో నారాయణ విజయప్రస్థానం ప్రారంభమైందని చెప్పడానికి గర్విస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ లక్ష్మారెడ్డి మాట్లాడుతూ నిజామాబాద్ లో ఇంటర్ విద్యలో స్థాపించిన రెండవ సంవత్సరంలోనే జిల్లాలో మొదటి స్థానం, రాష్ట్రస్థాయిలో మూడవ అత్యధిక ర్యాంక్ 467 అలాగే 466 లవంగా వైష్ణవి, పంచమహల్కర్ రియా ఇద్దరూ 465 కాటేపల్లి సాత్విక్ ,తాడూరి శ్రీరామ ప్రియ , రాచార్ల బాస్విని 464, బండి శ్రగ్వి ముగ్గురు, 462 అంబటి శర్వాణి, నల్లూరి శ్లోకా చౌదరి ఇద్దరూ, 461 ఆకుల సుహాస్, 456 గంజి నిహారిక, 455 మెగావత్ అజయ్, 451 గంగోని శ్రీదీప్తి సాధించడం మన నిజామాబాదులో కొత్త శకానికి నాంది పలినట్లయిందని అన్నారు. ఇలా జూనియర్ ఎంపీసీలో 470కి 460 పైన మార్కులు 10 మంది సాధించారని, 466 పైన మార్కులు 3 మంది, 470 కి 450 పైన మార్కులు 13 మంది సాధించారని, రెండవ సంవత్సరం సెకండ్ ఇయర్ తెలంగాణ ఇంటర్మీడియట్ ఫలితాలులో శివ రాశి కీర్తన 1000 మార్కులకు గాను 991, మద్రి హర్ష, 987, మలిపాటి ఈశా 986, మాలే లిఖిత్ 985, లక్ష్మీ ప్రసన్న 984, శ్రీజ 982, మెహర్ నిధి 978, సిరి గారి హర్షిని 972, కట్టా శ్రీనివాసరెడ్డి 972, పెంట కారుణ్య 970 ఉత్తమ మార్కులు సాధించడం కాలేజీకి గర్వకారణంగా ప్రిన్సిపాల్ లక్ష్మారెడ్డి తెలియజేశారు .జూనియర్ బైపీసీ విభాగంలో 440 మార్కులకు గాను 424 బెస్ట్ మార్కుతో గోసాల దివ్యశ్రీ సాధించడం ఎంతో గర్వకారణంగా ఉంది అని తెలియజేస్తున్నామన్నారు.




# అభ్యర్థిని కూడా ప్రకటించుకోలేని అసమర్థులా.... నన్ను ఓడించేది? కాంగ్రెస్, బీఆర్ఎస్ లపై నిప్పులు చెరిగిన బండి సంజయ్

**ఒట్టేసి దేవుడితో రాజకీయాలు చేసే మీరా... బీజేపీని విమర్శించేది?**

**57 ఏళ్లలో బాత్రూంలు కూడా కట్టివ్వకుండా ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టిన కాంగ్రెస్ మోదీని విమర్శించడమా?**
**పదేళ్లలో ప్రజలను రాచిరంపాన పెట్టిన కేసీఆర్ నీతి సూత్రాలు వల్లిస్తున్నడు**

**ప్రజా సమస్యలపై పోరాడి ధర్నా చౌక్ కు గుంజుకొచ్చినందుకు కేసీఆర్ నాపై కక్ష కట్టిండు**

**చేసిందే చెప్పే మహానాయకుడు నరేంద్రమోదీ**

**కరీంనగర్ ప్రజలు తలెత్తుకునేలా ప్రజా సమస్యలపై పోరాడిన చరిత్ర నాది**

**మరోసారి ఎంపీగా భారీ మెజారిటీతో గెలిపించండి**

**బండి సంజయ్ సమక్షంలో బీజేపీలో చేరిన చొప్పదండి నియోజకవర్గ కాంగ్రెస్, బీజేపీ నాయకులు**

**కాషాయ కండువా కప్పి సాదరంగా బీజేపీలోకి ఆహ్వానించిన బండి సంజయ్**



అక్షర విజేత,చొప్పదండి:
చొప్పదండి పట్టణ అధ్యక్షులు బత్తిని ప్రశాంత్ అధ్వర్యంలో పట్టణ కేంద్రంలోని శ్రీలక్ష్మి ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన చేరికల కార్యక్రమంలో చొప్పదండి పట్టణానికి చెందిన %దీతీం% యూత్ అధ్యక్షులు మంద శ్రీరామ్, అనుమాండ్ల రాజశేఖర్, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు బినవెని వెంకటేశం, వర్ధక సంఘం మాజీ అధ్యక్షులు సిరిపురం గంగారాం, మంద అంజయ్య, మంద రవి, కున వెంకటేష్, చీకట్ల అనిల్, ఎలిగేటి వికాస్, ఉతర్ల సందీప్, మధు, రాజు, ఆకాష్, వంశీ, వరుణ్, కన్ని, శ్రీకాంత్,నరేష్, రుద్ర సాయి తదితరులను
బిజెపి పార్లమెంట్ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ కండువా కప్పి బీజేపీలోకి సాదరంగా ఆహ్వానించారు.
అనంతరం బండి సంజయ్ మాట్లాడుతూ ఇక్కడున్న కొందరు నోటి దురద ఉన్న కాంగ్రెస్ నాయకులు దేశం, ధర్మం గురించి మాట్లాడితే నాకేం పనిలేదని కించపర్చేలా మాట్లాడుతున్నరు. మరి ముఖ్యమంత్రి ఎక్కడికిపోయినా దేవుడి మీద ఒట్టేసి హామీలను అమలు చేస్తానంటున్నడు. గద్వాల పోయి జోగులాంబ అమ్మవారి మీద ఒట్టేస్తరు. యాదాద్రి పోయి లక్ష్మీ నర్సింహస్వామి మీద ఒట్టేస్తరు..వరంగల్ పోయి భద్రకాళి అమ్మవారి మీద ఒట్టేస్తరు.. వాళ్లు మాట్లాడితే కరెక్టట. నేను మాట్లాడితే తప్పట... ఇదేం న్యాయం?. నేను వాళ్ల లెక్క దేవుడిపై ఒట్టేసి హామీలు అమలు చేయకుండా మోసం చేయడం లేదు. దేశం కోసం, ధర్మ రక్షణ కోసం పోరాడుతున్న" అంటూ బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ అభ్యర్థి ఎవరో కూడా నేటికీ తేల్చుకోలేని నాయకులు తనను ఓడిస్తానని బీరాలు పలుకుతున్నారని ఎద్దేవా చేశారు."ఇక్కడున్నాయన పార్టీకి, సీఎంకు చెప్పకుండా వెలిచాల రాజేందర్ ను తీసుకుపోయి నామినేషన్ వేయిస్తడు. ఈ విషయం తెలిసి సీఎం, హైకమాండ్ గరం అయితున్నరు. ఇయాళ పోటీగా అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి కూడా నామినేషన్ వేస్తడట.. రేపే నామినేషన్లకు ఆఖరు తేదీ. ఇప్పటి వరకు అధికారికంగా కాంగ్రెస్ అభ్యర్థి ఎవరో కూడా తేల్చుకోలేకపోతున్న నేతలు నాపై విమర్శలు చేయడం హాస్యాస్పదమన్నారు. బీఆర్ఎస్, బీజేపీ చేస్తున్న తప్పుడు ప్రచారాలను, కేంద్రంలోని నరేంద్రమోదీ సహకారంతో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని ఇంటింటికీ తిరిగి ప్రచారం చేయాలని కోరుతున్నా.అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన 6 గ్యారంటీలను నమ్మి ఓటేసి ప్రజలు మోసపోయారు. నరేంద్రమోదీ హామీలివ్వకుండా అధికారంలోకి వచ్చినా ప్రజలకు అవసరమైనవన్నీ చేస్తున్నడు. మోదీ చేసిందే చెబుతారు. చెప్పిందే చేస్తారు. ఇక్కడున్న కొందరు నోటి దురద ఉన్న కాంగ్రెస్ నాయకులు బండి సంజయ్ దేశం, ధర్మం గురించి దేవుడి గురించి మాట్లాడితే ఆయనకేమీ ఏమీ పనిలేదు. దేశం, ధర్మమంటూ మత రాజకీయాలు చేస్తున్నాడని విమర్శిస్తారు.. మరి కాంగ్రెస్ ముఖ్యమంత్రి దేవుడి మీద ఒట్టేసి హామీలను అమలు చేస్తానంటున్నడు. జోగులాంబ అమ్మవారి మీద ఒట్టేస్తరు. యాదాద్రి లక్ష్మీ నర్సింహస్వామి మీద ఒట్టేస్తరు..వరంగల్ పోయి భద్రకాళి అమ్మవారి మీద ఒట్టేస్తరు.. వాళ్లు మాట్లాడితే కరెక్టట. నేను మాట్లాడితే తప్పట ఇదేం న్యాయం అని ప్రశ్నించారు .ఆగస్టు 15న రూ.2 లక్షల రుణమాఫీ చేస్తారట. ఎన్నికల్లోపే ఎందుకు చేయలేదు. పోనీ ఎన్నికల కోడ్ అయిపోగానే జూన్ 4న రుణమాఫీ చేయొచ్చు కదా.. ఎందుకు చేయరు? పార్లమెంట్ ఎన్నికలైపోంగనే స్థానిక సంస్థలు కూడా నిర్వహించి ఓట్లు దండుకున్నా.. రుణమాఫీసహా కాంగ్రెస్ ఇచ్చిన హామీలన్నీ గాలికొదిలేయాలని ప్రభుత్వం ప్లాన్ వేసింది. అందుకే ఈ కపట నాటకమాడుతూ దేవుడిమీద ఒట్టేసి రాజకీయం చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ హామీలివ్వకపోతే అవి నెరవేర్చేదాకా కొట్లాడే ఏకైక పార్టీ బీజేపీ మాత్రమే. బోనస్ ఇచ్చేదాకా వెంటాడతాం. తాలు, తరుగు, తేమతో పని లేకుండా వడ్లు కొనాలంటే రూ.700 కోట్లు మాత్రమే ఖర్చు అవుతాయి. వడ్లకు బోనస్ కోసం రూ.3,500 కోట్లు అవసరమవుతాయి. వీటినే ఖర్చు చేయలేనోళ్లు రుణమాఫీ కోసం రూ.30 వేల కోట్లు ఖర్చు చేస్తానంటే నమ్మేదెవరు? వీటి కోసం కొట్లాడి కాంగ్రెస్ మెడలు వంచేదాకా పోరాడేది బీజేపీయే. కేసీఆర్ సర్కార్ మోసాలను ఎండగట్టి ఫాంహౌజ్ లో పడుకున్నోడిని ధర్నా చౌక్ కు గుంజుకొచ్చినానే అక్కసుతో నన్ను ఓడగొట్టాలని కుట్ర చేస్తున్నడు. అదే విధంగా 6 గ్యారంటీలను ఎందుకు అమలు చేయడం లేదని కాంగ్రెస్ ను నిలదీస్తుంటే... నన్ను ఓడించాలని బీఆర్ఎస్ తో కలిసి ఇక్కడున్న కాంగ్రెస్ నేతలు కుట్ర చేస్తున్నరు.. నేనడుగుతున్న నేనడుగుతున్నా... మహిళలకు నెలనెలా రూ.2,500లు బ్యాంకులో జమ చేస్తామన్నరు. ఎందుకు ఇవ్వలేదు? వృద్దులు, వితంతవులు, బీడీ కార్మికులలకు పెన్షన్ ను 4 వేలకు పెంచి నెలనెలా ఇస్తామని ఎందుకివ్వలే? ఇండ్లు లేని వాళ్లందరికీ ఇంటిజాగాతోపాటు 5 లక్షల సాయమందిస్తామని ఇంతవరకు ఒక్కరికైనా ఇచ్చారా? రైతులకు, కౌలు రైతులకు రైతు భరోసా కింద 15 వేల ఆర్థిక సాయం, రైతు కూలీలకు 12 వేల సాయమందిస్తామన్నారు. రైతులు అల్లాడుతున్నా ఎందకు బోనస్ ఇవ్వలేదు? విద్యార్థులకు 5 లక్షల భరోసా కార్డు ఇచ్చి చదువుపై భారం పడకుండా చూస్తామన్నారు. ఒక్కరంటే ఒక్క విద్యార్థికైనా భరోసా కార్డు ఇచ్చారా?రైతులకు 2 లక్షల రుణమాఫీ అమలు చేస్తాం. వడ్లు, మిర్చి, మొక్కజొన్న, మిర్చి, పసుపు సహా పంటలకు క్వింటాలుకు 5 వందల చొప్పన బోనస్ ఇస్తామన్నరు. తాలు, తరుగు, తేమతో సంబంధం లేకుండా కనీస మద్దతు ధర ఇచ్చి వడ్లను కొనుగోలు చేస్తామన్నరు. వడ్ల కల్లాల వద్ద రైతులు అల్లాడుతున్నరు. ఎంతమందికి బోనస్ ఇచ్చారు? ఎంత మంది వద్ద తాలు, తరుగు, తేమతో సంబంధం లేకుండా వడ్లు కొన్నారు? బీఆర్ఎస్ హయాంలో మూసివేసిన 6 వేల స్కూళ్లను తెరిపిస్తామని హామీ ఇచ్చారు. ఎన్ని స్కూళ్లు తెరిపించారు?స్థానిక సంస్థలకు పూర్తి స్థాయిలో నిధులు, విధులు అప్పగిస్తామన్నారు. ఎన్ని నిధులిచ్చారు? మోదీ బాత్రూంలే కాదు.. అన్ని కట్టించిండు. మోదీ ఇండ్ల కోసం నిధులిస్తే కేసీఆర్ దారి మళ్లించిండు. పంచాయతీలకు వేల కోట్ల నిధులిస్తే కేసీఆర్ దారి మళ్లించిండు. గరీబ్ కళ్యాణ్ యోజన కింద ఉచితంగా బియ్యం ఇస్తుంటే కేసీఆర్ బొమ్మలు పెట్టుకున్నరు... ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కేసీఆర్ రాచిరంపాన పెట్టిండు. మోదీని విమర్శిస్తున్న ఇక్కడున్న కాంగ్రెస్ నేత(పొన్నంను ఉద్దేశించి) ఆనాడు ఎందుకు కేసీఆర్ పై కొట్లాడలేదు? ప్రజలు ఆనాడు అల్లాడుతుంటే ఈ నేత యాడ పడుకున్నడు? మోదీ చేసిన అభివృద్ధి పనులన్నీ ఆ నాయకుడికి కన్పించడం లేదు. మోదీ బాత్రూంలు కడితే ఓట్లేస్తరా? అని చులకన ఆ నేతను అడుగుతున్నా... 57 ఏళ్లు పాలించిన కాంగ్రెస్ పార్టీ బాత్రూంలు కూడా కట్టియ్యకుండా మహిళల ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తే... మోదీగారు అందరికీ బాత్రూంలు కట్టించి మహిళల ఆత్మగౌరవాన్ని కాపాడిన మహా నాయకుడు. కాంగ్రెస్ అభ్యర్థి ఎవరో నేటికీ తెలియదు. ఒకాయన పార్టీకి, సీఎంకు చెప్పకుండా వెలిచాల రాజేందర్ ను తీసుకుపోయి నామినేషన్ వేయించాడట. ఈ విషయం తెలిసి సీఎం, హైకమాండ్ గరం అయ్యిందట. ఇయాళ అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి కూడా నామినేషన్ వేస్తడట.. రేపే నామినేషన్లకు ఆఖరు తేదీ. కాంగ్రెస్ అభ్యర్థి ఎవరో కూడా తేల్చుకోలేకపోతున్న నేతలు బీజేపీని ఓడిస్తామని బీరాలు పలుకుతుంటే నవ్వొస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి మాజీ ఎమ్మెల్యే బొడిగ శోభ, పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు, జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ, అసెంబ్లీ కన్వీనర్ పెరుక శ్రావణ్, అసెంబ్లీ ప్రబరి రాజేష్, మేకల ప్రభాకర యాదవ్, రాజన్నల రాజు, పట్టణ ప్రధానకార్యదర్శి చిల్ల శ్రావణ్ , అనుకారి సాయికృష్ణ, చల్ల అనూష్, జీట్ట కుమార్, బొడిగ సురేష్, తాడురి రామక్రిష్ణ, సుధాకర్, గుండేటి శివకృష్ణ, రాజేందర్, శ్రావణ్ మధు తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికల్లో యూత్ సత్తా చూపండి

**భారీ మెజార్టీ గెలుపు కోసం యువత కీలక పాత్ర**

**హాజరైన నేషనల్ సెక్రెటరీ జిషన్ హైమద్**

**ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి**





అక్షర విజేత, తాండూర్
తాండూర్ నియోజకవర్గం
యాలాల్ మండలంలో బుధవారం ఏర్పాటు చేసిన యూత్ కాంగ్రెస్ సమావేశం కు ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి గారు మాట్లాడుతూ గత ఎన్నికల్లో యాలాల్ మండలంలో కాంగ్రెస్ పార్టీ మెజార్టీ సాధించింది అంటే అది యోజన కాంగ్రెస్ నాయకుల కష్ట ఫలితమని చెప్పవచ్చని అన్నారు.
అలాగే రానున్న పార్లమెంటు ఎన్నికల్లో తాండూరు నియోజకవర్గం నుంచి అత్యధిక మెజారిటీ వచ్చే విధంగా యువజన కాంగ్రెస్ నాయకులు పని చేయాలని ఎమ్మెల్యే గారు సూచనలు చేయడం జరిగింది.
కష్టపడ్డ ప్రతి యువజన కాంగ్రెస్ నాయకులకు భవిష్యత్ లో ఎవరి సామర్థ్యానికి వారికి సరేపోయే విధంగా అవకాశాలు కల్పించే విధంగా ఎమ్మెల్యేగా తాను భాధ్యత తీసుకుంటాననీ యువజన కాంగ్రెస్ నాయకులకు దిశ నిర్దేశం చేయడం జరిగింది.
ఈ సమావేశంలో యూత్ కాంగ్రెస్ నేషనల్ సెక్రెటరీ జీషన్ హైమద్,కృష్ణం రాజు చేవెళ్ల పార్లమెంట్ యూత్ కాంగ్రెస్ ఇంచార్జీ, కావాలి సంతోష్ అసెంబ్లీ ఇంచార్జీ, బస్వరాజు మండల ఇంచార్జీ మరియు పలువురు నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ విద్యార్థులకు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్.రవీందర్ రెడ్డి అభినందన

**శ్రమ నీ ఆయుధమైతే..!! విజయం నీ బానిస అవుతుంది..!!**



అక్షర విజేత వేపనగండ్ల:
వీపనగండ్ల మండల కేంద్రానికి సంబంధించిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఎస్.రవీందర్ రెడ్డి ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో ఉత్తీర్ణులైన విద్యార్థిని విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంటర్మీడియట్ అనంతరం విద్యార్థులందరూ ఉన్నత విద్యను అభ్యసించ తల్లిదండ్రులకు గురువులకు సొంత గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. తక్కువ మార్కులు వచ్చాయని ఎవరు కూడా చింతించొద్దని ఆయన అన్నారు. తక్కువ మార్కులు వచ్చాయని మనస్పార్థాలకు గురై ఎలాంటి అఘాయిత్యాలకు పాల్పడొద్దని ఆయన అన్నారు. జీవితంలో ఓటమి గెలుపు అనేది సహజము కాబట్టి విద్యార్థులు ఎవరు కూడా తక్కువ మార్కులు వచ్చాయని కుమిలిపోవద్దని ఆయన అన్నారు.

## ఇంటర్మీడియట్ ఫలితాలు విక్టరీ విజయకేతనం



అక్షర విజేత, నిజామాబాద్ సిటి : నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని విక్టరీ జూనియర్ కళాశాల విద్యార్థులు మంచి ర్యాంకులు సాధించారు. బుధవారం విడుదలైన ఫలితాలలో అత్యధిక మార్పులు సాధించి విజయకేతనం ఎగరవేశారు. మొదటి సంవత్సరం ఎంపిసి లో 470 మార్కులకు గాను ప్రద్యుమ్న 466, వినీల 466, సంస్కృతి 466, నిశాంత్ రెడ్డి 466, స్నిగ్ధ 466 మొదటి సంవత్సరం బైపీసీలో 440 మార్కులకు గాను వర్షిని 437, శ్రద్ధ 435 మార్కులు సాధించారు. రెండవ సంవత్సరం ఎంపీసీ లో 1000 మార్కులకు గాను సాయి దుర్గ 980 మార్కులు, చరణ్ ఆదిత్య 979 సాధించారు. బైపీసీ లో డి. సౌమ్య 975, ఎస్. వి వైష్ణవి 975 మార్కులు సాధించారని సంతోష్, గజానన్, కార్తీక్ తెలిపారు. మొదటి సంవత్సరం ఎంపీసీలో 470 మార్కులకు 466 మార్కులు 9 మంది విద్యార్థులు సాధించారని, 465 నుంచి 460 మార్కులు 27 మంది విద్యార్థులు సాధించాలని, బైపీసీలో 440 మార్కులకు గాను 437 మార్కులు ఎం. వైష్ణవి సాధించిందని, 435 నుంచి 430 మార్కులు 8 మంది విద్యార్థులు సాధించాలని తెలిపారు

## జీవన్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలి




అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : నిజామాబాద్ కాంగ్రెస్ పార్లమెంటరీ అభ్యర్థి జీవన్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని యువజన కాంగ్రెస్ రాష్ట్ర ఇంచార్జ్ శ్రీ కాలేద్ అహ్మద్ కోరారు. బుధవారం నగరంలోని కాంగ్రెస్ భవన్ లో యువజన్ కాంగ్రెస్ జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు, పార్లమెంట్ ఇంచార్జ్ రామార్తి గోపి మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతి యువజన కాంగ్రెస్ నాయకులు కష్టపడి జీవన్ రెడ్డిని అధిక మెజారిటీతో గెలిపిస్తే రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో విజయం సులభం అని,కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు తప్పకుండా గుర్తింపు ఉంటుంది అన్నారు. భాజపా తప్పుడు ప్రచారాలను ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియపరిచేలా పనిచేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శులు రవీందర్, ముద్దసీర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అబుద్, జిల్లా ఉపాధ్యక్షులు మహేష్, అన్సారీ, జిల్లా కార్యవరగా సభ్యులు, నియోజకవర్గ అధ్యక్షులు నాగేంద్ర బాబు, ప్రీతం, ఫర్హాన్, మండల, గ్రామ యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ నేషనల్ అవార్డు అందుకున్న బీఎస్పీ మండల అధ్యక్షుడు పవన్ కుమార్




అక్షర విజేత సంగారెడ్డి జిల్లా ప్రతినిధి: బీఎస్పీ హత్నూర మండల అధ్యక్షుడు పవన్ కుమార్ కు భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నేషనల్ అవార్డు వరించింది. హైదరాబాదులోని డాక్టర్ దేవులపల్లి రాంజీరావు కళామందిరం స్ఫూర్తి సర్వీసెస్ సొసైటీ ఇండియన్ ఎన్జీవో సంస్థ ఆధ్వర్యంలో డాక్టర్ ఆకుల రమేష్ చేతుల మీదుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నేషనల్ అవార్డు పవన్ కుమార్ కు అందజేయడం జరిగింది. ఈ అవార్డు అందుకున్నందుకు స్ఫూర్తి సర్వీసెస్ సొసైటీ సమస్త అధ్యక్షునికి కుల రమేష్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.




## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత.



అక్షర విజేత మందమర్రి
మానవాళి మనుగడకు మొక్కలు నాటాలి. కేకే 5 గని మేనేజర్ అల్లావుద్దీన్. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని భావితరాల భవిష్యత్తు కోసం ప్రతి ఒక్కరు విధిగా పదికి పైగా మొక్కలు నాటాలని కేకే 5 గని మేనేజర్ అల్లావుద్దీన్ తెలిపారు. బుధవారం కేకే 5 గని సమీపంలో గల బలరాం వనం నుండి మిషన్ లైఫ్ స్టైల్ లో భాగంగా సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ప్రపంచవ్యాప్తంగా గ్లోబల్ వార్మింగ్ తో వాతావరణ సమతుల్యత దెబ్బతిని ప్రజలు అనారోగ్యం బారిన పడుతున్నారని పేర్కొన్నారు. మితిమీరిన ఇంధ న వినియోగంతో పాటు ప్లాస్టిక్ వస్తువులు ప్రతి పనికి వినియోగించడం వలన ఆరోగ్యం పై వీటి ప్రభావం తీవ్రంగా చూపుతోందని తెలిపారు. ప్లాస్టిక్ వస్తువుల వల్ల భూగర్భ జలాలు కూడా దెబ్బతింటున్న అనే విషయాన్ని ప్రతి ఒక్కరు గ్రహించాలన్నారు. ఒకానొక సందర్భంలో పశువులు ఈ ప్లాస్టిక్ పదార్థాలను భుజించి మృత్యువు వాత పడుతున్నాయని కూడా తెలిపారు. అనేక దేశాలలో వాహనాల వినియోగాన్ని తగ్గించి సైకిల్ వినియోగాన్ని పెంచుతున్నారని తెలిపారు. సైకిలు వాడడం వల్ల శరీరంలోని ప్రతి అవయవాల ప్రభావం పడిల ఆరోగ్యంగా ఉండేందుకు ఎంతగానో ఉపకరిస్తుందని చెప్పారు. ప్రతి ఉద్యోగి వారి వారి నివాసాల్లో వారి కుటుంబ సభ్యుల ఆరోగ్యతోపాటు ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని మొక్కలు నాటాలని తెలిపారు. మంచి విటమిన్లతో కూడినటువంటి పరిమిత భోజనాన్ని భుజించాలని చెప్పారు. పెరుగుతున్న వాతావరణ కాలుష్యాన్ని నివారించేందుకు తప్పకుండా పరిమిత ఇంధనం వినియోగించుకోవాలని ప్లాస్టిక్ వస్తువులను పూర్తిగా నిషేధించాలన్నారు. భావితరాల భవిష్యత్తు బాగుండాలన్న మానవాళి మనుగడ కొనసాగాలన్న పర్యావరణం ఒకటే శరణ్యమని గుర్తించాలన్నారు. వృక్షో రక్షితే రక్షిత హా అనే నినాదాన్ని చాటాలని చెప్పారు. అనంతరం ఉద్యోగులతో కలిసి సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేకే ఐదు గని అసిస్టెంట్ మేనేజర్ జస్వంత్ గుర్తింపు సంఘం ఫిట్ కార్యదర్శి గాన్ల సంపత్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## సిద్ధార్థ కళాశాల విద్యార్థుల విజయకేతనం

లి బైపిసి ప్రథమ సం. ఆఫియా మెహజబీన్ ( 437/440 ), సాబేరున్నీసా ( 436/440 )

లి ఎంపిసి ప్రథమ సం. బి.నితిన్ కుమార్ ( 463/470 ), కె.నవ్యప్రణతి ( 462/470 ).

లి సిఈసి ప్రథమ సం. సనా అఫ్రీన్ ( 479/500 ), నూస్ బేగమ్ ( 477/500).

లి ఎంఈసి ప్రథమ సం. జి.హరిత ( 489/500 ).

లి బైపిసి ద్వితీయ సం. మూసాబ్ ఖాన్ ( 988/1000 ), ఎల్.అఖిల ( 987/1000 ).

లి ఎంపిసి ద్వితీయ సం. కె.సాహితి ( 990/1000 ), పి.అక్షర ( 984/1000 ).

లి సిఈసి ద్వితీయ సం. ముజైఫ్ ఖాన్ ( 950/1000 ), రామావతార్ ( 941/1000 ).

లి ఎంఈసి ద్వితీయ సం. టి.నిహారిక ( 921/1000 ).

లి సిద్ధార్థ కళాశాల ప్రిన్సిపాల్ కూర జయదేవ్ కరస్పాండెంట్ పట్లోళ్ల కృష్ణారెడ్డి




అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి

అధ్యాపకుల నిరంతర శ్రమ, తల్లిదండ్రుల ప్రోత్సాహం, విద్యార్థుల నిరంతర సాధన వలన రాష్ట్ర స్థాయి మార్కులు సాధించిన శుభ సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు అని సిద్ధార్థ కళాశాల ప్రిన్సిపాల్ కూర జయదేవ్, కరెస్పాండెంట్ పట్లోళ్ల కృష్ణారెడ్డి సంయుక్తంగా తెలిపారు. బుధవారం వెలువడిన ఇంటర్మీడియట్ ఫలితాలలో సిద్ధార్థ కళాశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి మార్కులతో విజయకేతనం ఎగురవేశారని వారు స్పష్టం చేశారు. బైపీసీలో అత్యధిక మార్కులు రావడం గత 31 సంవత్సరాలలో ఇదే ప్రథమమని, విద్యార్థిని అఫియా నజ్డీన్ ను కళాశాల ప్రిన్సిపాల్, కరస్పాండెంట్, అధ్యాపక బృందం అభినందించారు. అకాడమిక్ లోనే కాకుండా జేఈఈ ( మెయిన్స్ ) నీట్ పరీక్షలకు ప్రత్యేక బ్యాచులతో శిక్షణనిస్తూ మంచి ర్యాంకు సాధించడమే లక్ష్యంగా ప్రణాళికను సిద్ధం చేశారని వారు వెల్లడించారు.

## పలు వివాహాలకు హాజరైన నర్సాపూర్ ఎమ్మెల్యే వధూవరులను ఆశీర్వదించిన సునీత లక్ష్మారెడ్డి



అక్షర విజేత సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:
నత్తనపల్లి గ్రామానికి చెందిన కేశన్న గారి రాములు మనుమని వివాహానికి కొంపల్లి ఇంద్రరెడ్డి గార్డెన్స్ వేదికగా నిర్వహిస్తున్న వివాహానికి నర్సాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి హాజరై వధూవరులను అక్షంతలు వేసి వారి కుటుంబ సభ్యులకు శు భాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ఈ కార్యక్రమంలో నర్సాపూర్ మాజీ జెడ్పిటిసి చోటి మాధవి జగదీష్, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు సత్యం గౌడ్, షేక్ హుస్సేన్, మహమ్మద్, తొంట వెంకటేశం, సూరారం నరసింహులు, నియోజకవర్గ సాయి ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైలు పట్టాలపై వ్యక్తి మృతదేహం

## బషీరాబాద్ ఎంపీపీ కుటుంబ సభ్యులుగా గుర్తింపు

## అమర్ ప్రసాద్ కుమారుడు బబ్లు ప్రసాద్ 36 సంవత్సరాలు

## దర్యాప్తు చేస్తున్న రైల్వే పోలీసులు



అక్షర విజేత, తాండూర్ తాండూర్ నియోజకవర్గం బషీరాబాద్ మండలం కేంద్రంలో రైలు పట్టాలపై మృతదేయం కలకాలం రేపింది. ఈ సంఘటన బుధవారం చోటు చేసుకుంది. స్థానికుల కథనం మేరకు ఎంపీపీ కరుణ భర్త అజయ్ ప్రసాద్ పెద్ద అన్న అమర్ ప్రసాద్ కుమారుడు బబ్లూ ప్రసాద్(36) గత కొన్ని రోజులుగా మద్యానికి బానిసైనట్లుగా స్థానికులు చెబుతున్నారు.
అయితే బుధవారం ఉదయం బషీరాబాద్ రైల్వే స్టేషన్ సమీపంలోని గూడ్స్ రైలు వెళ్లే పట్టాలపై బబ్లూ ప్రసాద్ మృతదేహాన్ని స్థానికులు గుర్తించి రైల్వే అధికారులకు సమాచారం అందించారు.
విషయం తెలుసుకున్న రైల్వే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతదేహాన్ని తాండూరులోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి మార్చురికి తరలించారు. ఈ సంఘటన ఎంపీపీ కుటుంబంలో విషాదం నింపింది.

## బీజేపీలో చేరిన కోటపాటి నరసింహ నాయుడు



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లోని బీజేపీ కార్యాలయంలో పసుపు రైతుల సంఘం అధ్యక్షులు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కోటపాటి నరహిసంహ నాయుడు, ఎంపీ అరవింద్ ఆహ్వానం మేరకు రాజ్య సభ సభ్యులు, బీజేపీ ఓబీసి మోర్చ రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మన్ సమక్షంలో బీజేపీ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కోటపాటి నరసింహ నాయుడు మాట్లాడుతూ ప్రధాని మోడి పసుపు బోర్డు ఏర్పాటు చేయడానికి సుముఖత వ్యక్తం చేయడంతో తాను బీజేపీలో చేరినట్లు తెలిపారు. ఆయనతో పాటు పలువురు జిల్లాకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

## మెదక్ లో ఎగిరేది కాంగ్రెస్ జెండా!!
## మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్!!




అక్షర విజేత ,శివంపేట.
మెదక్ ఎంపీ కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శివంపేట మండలంలో ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన శ్రీ భగలాముఖి శక్తిపీఠం దేవాలయమును దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మెదక్ ఎంపీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ మాట్లాడుతూ మెదక్ ఎంపీ ఎన్నికల్లో మరోసారి ఎగిరేది కాంగ్రెస్ జెండా అని, మెతుకుగడ్డ! కాంగ్రెస్ అడ్డా!!అని అన్నారు. ప్రతినిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలను పరిష్కరిస్తానని, 20 రోజులు కాంగ్రెస్ కార్యకర్తలు కష్టపడి పని చేయాలని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి, జిల్లా కాంగ్రెస్ మహిళ నాయకురాలు సువాసిని రెడ్డి, శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్, మరియు జిల్లా, నియోజకవర్గ ,మండల ,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## స్టేట్ ర్యాంకులతో తాటిపెల్లి బాలికల గురుకుల విద్యార్థినిల ప్రతిభ



అక్షర విజేత మల్యాల కొండగట్టు
ఇంటర్ 2024 మొదటి సంవత్సరం మరియు రెండో సంవత్సరం ఏప్రిల్ 24 బుధవారం రోజున విడుదలైన పరీక్ష ఫలితాలలో మల్యాల మండలం తాటిపెల్లి బాలికల గురుకుల పాఠశాల విద్యార్థులు రాష్ట్ర ర్యాంకులతో ప్రతిభను చాటారు.మొదటి సంవత్సరం ఎంపీసీ విభాగంలో స్టేట్ 2 ర్యాంక్ కే సాహిత్య 467, బైపీసీ విభాగంలో స్టేట్ 2 ర్యాంక్ వి అక్షర 436 మార్కులు,కే రిషిత 436 మార్కులు,కే గాయత్రి 436,ఏ మీనాక్షి 436 మార్కులు
ఎంపీసీలో స్టేట్ నాలుగవ ర్యాంక్ కె సాత్విక 465 మార్కులు,ఎస్ దీపిక 465 మార్కులు,
ద్వితీయ సంవత్సరం బైపిసి విభాగంలో స్టేట్ సెకండ్ 2 ర్యాంక్ టి అశ్విత 990 మార్కులు
ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగంలో స్టేట్ 4 ర్యాంక్ కే కళ్యాణి 990, స్టేట్ 5 ర్యాంక్ ఏం హాసిని 987 మార్కులతో ప్రైవేటుకు దీటుగా స్టేట్ ర్యాంకులు సాధించి ప్రతిభను చాటారు.
రాష్ట్ర ర్యాంక్ సాధించడం పట్ల ప్రిన్సిపల్ శ్రీనివాస్,విద్యార్థినిల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

## ఇంటర్లో సత్తా చాటిన ప్రభుత్వ కళాశాల విద్యార్థులు




అక్షర విజేత దేవరకద్ర
ఇంటర్ ఫలితాలు దేవరకద్ర ప్రభుత్వ కళాశాల విద్యార్థులు సత్తా చాటి ఉత్తమ ప్రతిభను కనపరిచారు. మొదటి సంవత్సరం ఫలితాల్లో ఎంపీసీ విభాగం నుంచి ప్రియాంక 412 మార్కులు, బైపిసి విభాగం నుంచి శివాని 377 మార్కులు, శివయ్య సిసి విభాగం నుంచి 410 మార్కులు, సంతోష హెచ్ఈసీ విభాగం నుంచి 354 మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో ఎంపీసీ విభాగంలో కేశవులు 928 మార్కులు అశ్విని బైపిసి విభాగంలో 930 మార్కులు మైత్రి సీఈసీ విభాగంలో 760 మార్కులు, మానస వచ్చేసి విభాగంలో 774 మార్కులు సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఊర్మిళదేవి తెలిపారు. ఉత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థులను కళాశాల అధ్యాపకులు అభినందించారు.

## కొండగట్టులో ముగిసిన చిన్న హనుమాన్ జయంతి ఉత్సవాలు





అక్షర విజేత మల్యాల కొండగట్టు
తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రం మల్యాల మండలం ముత్యంపేట గ్రామం కొండగట్టు అంజన్న సన్నిధిలో బుధవారం శ్రీ హనుమాన్ చిన్న జయంతి ఉత్సవాలు ముగిసాయి,తమ ఇష్ట దైవాన్ని దీక్షతో కొలిచి స్వామిని దర్శించుకుని దీక్షా స్వాములు భక్తులు తిరుగు ప్రయాణమయ్యారు,22 వ తేదీ నుండి 24వ తేదీ వరకు జరిగిన ఉత్సవాల్లో సుమారు 2 లక్షల పైగా దీక్షా స్వాములు దర్శించుకున్నారు.వేసవికాలం ఎండ కారణంగా దీక్ష స్వాములు భక్తులు మధ్యాహ్న సేదతీరి సాయంత్రం 4 గంటల సమయం నుంచి కొండపైకి చేరుకొని బస చేసి ఉదయం 11 గంటల సమయం వరకు దర్శనానికి క్యూలైన్లో మాల విరమణ కేశఖండన కోనేరు ప్రసాదాల దగ్గర భక్తజన రద్దీ కొనసాగింది.
ఈవో చంద్రశేఖర్ మాట్లాడుతూ
కొండగట్టు ఆంజనేయ స్వామి కృపతో చిన్న హనుమాన్ జయంతి ఉత్సవాలు 22 తేదీ సోమవారం నుండి 24వ తేదీ బుధవారం వరకు ఎలాంటి ఆటంకాలు లేకుండా ప్రశాంతంగా విజయవంతమయ్యాయని జిల్లా కలెక్టర్ ఆదేశాలతో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉత్సవాలు విజయవంతం అవ్వడానికి కారణమైన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.దీక్ష స్వాములకు భక్తులకు ఇబ్బందులు కలవకుండా మాలవిరమణ కేశఖండన కోనేట్లో పుణ్యా స్నానాలు,ప్రసాదాల, చలివేంద్రాలు సానిటైజేషన్ ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఇబ్బందులు కలగకుండా చూసామని.జిల్లా ఎస్పీ ఆదేశాలతో పోలీస్ శాఖ వారు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేశారని తెలిపారు.

# సర్కారు భూమికి ఎసరు..!

**- సమాధులను తొలగించి మరీ కబ్జాకు యత్నం**

**- ధారూర్ మండలం కేరెల్లిలో సర్వే నెంబర్ 71 లో మొత్తం 7.02 ఎకరాల ప్రభుత్వ భూమి**


**- రియల్ ఎస్టేట్ వ్యాపారిపై పోలీసులకు ఫిర్యాదు చేసిన వైనం**

**- ఖాళీ జాగా కనిపిస్తే చాలు కబ్జాలకు పాల్పడుతున్నారంటూ స్థానికుల ఆరోపణ**



అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి
భూముల ధరలకు రెక్కలు రావడంతో మనుషుల్లో ఆశ కూడా అదే స్థాయిలో పెరిగింది. ఖాళీ జాగా కనిపిస్తే చాలు కబ్జా చేయడమే అక్రమార్కుల లక్ష్యం. చివరికి ప్రభుత్వ భూములలో ఉన్న సమాధుల స్థలాలను కూడా వదలడం లేదు. తాజాగా వికారాబాద్ జిల్లా ధారూర్ మండల పరిధిలోని కెరెల్లి గ్రామ శివారులో గల సర్వే నెంబర్ 71 లో సుమారు 7 ఎకరాల 02 గుంటల ప్రభుత్వ భూమి కలదు. అయితే దానికి ఆనుకొని రియల్ ఎస్టేట్ వ్యాపారి సలీం అనే వ్యక్తి భూమి ఉంది. సలీమ్ కు సమాధులు ఉన్న ప్రభుత్వ భూమిపై కన్ను పడినట్టుంది. కెరెల్లి గ్రామానికి చెందిన బాల్ రాజ్ గౌడ్ అతని అవ్వ తాతలకు చెందిన సమాధులను తొలగించి, ఆ భూమిని కబ్జా చేసేందుకు చదును చేయడం గమనార్హం. బాల్ రాజ్ అనే వ్యక్తికి వారసత్వ భూములు గ్రామంలో లేక పోవడంతో 2009 మార్చి మాసంలో ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 71లో వారి తాత, అవ్వలను సమాధి చేసి ప్రతి ఏటా నివాళులు అర్పిస్తారు. ఇప్పుడు ఆ సమాధులను లేకుండా జేసిబి తో తొలగించి ప్రభుత్వ భూమిని కబ్జాకు యత్నిస్తున్న రియల్ ఎస్టేట్ వ్యాపారి సలీం అనే వ్యక్తి పై స్థానిక పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశారు. రెవెన్యూ అధికారులు స్పందించి అట్టి వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకొని ప్రభుత్వ భూమిని కాపాడాలని పలువురు గ్రామస్తులు కోరుతున్నారు.

## ఎంపీ అరవింద్ తరపున నామినేషన్



అక్షర విజేత, నిజామాబాద్ సిటి : భారతీయ జనతా పార్టీ ఎంపీ అభ్యర్థి అర్వింద్ ధర్మపూరి తరుపున బుధవారం 3వ సెట్ నామినేషన్ ను బీజేపీ రాష్ట్ర కార్యదర్శి పల్లె గంగారెడ్డి, జిల్లా అధ్యక్షులు, మేడపాటి ప్రకాష్ రెడ్డి, భోగ శ్రావణి, ఫ్లోర్ లీడర్ గోపిడి స్రవంతి రెడ్డి లు నామినేషన్ దాఖలు చేసారు. అనంతరం భాజపా అభ్యర్థి అర్వింద్ యొక్క ఫారం ఏ, బి పత్రాలు రిటర్నింగ్ అధికారికి అందజేసారు.

## కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన జీవన్ రెడ్డి



అక్షర విజతే, నిజామాబాద్ సిటి : నిజామాబాద్ పార్లమెంట్ ఎంపి అభ్యర్థిగా జీవన్ రెడ్డి బుధవారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ మేరకు స్థానిక నాయకులతో కలిసి వెళ్లి కలెక్టర్ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి, ఉర్దూ అకాడమీ కార్పొరేషన్ చైర్మన్ తహర్ బిన్ హందాన్, వాటర్ అండ్ మినరల్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ఈరావత్రి అనిల్, మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలిత, నగర అధ్యక్షులు కేశ వేణు, పీసీసీ ప్రధాన కార్యదర్శి గడుగు గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ లో సత్తా చాటిన జూటూరు అభినయ్



అక్షర విజేత దేవరకద్ర
ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో జూటూరు అభినయ్ ఉత్తమ ప్రతిభను కనబరిచి ఎంపీసీ విభాగంలో 972 మార్కులను సాధించి సత్తా చాటారు. వికారాబాద్ జిల్లా దోమ మండల కేంద్రానికి చెందిన జూటూరు అరవింద్, గాయత్రి దంపతుల కుమారుడు జూటూరు అభినయ్ హైదరాబాద్ లోని శ్రీ వశిష్ట జూనియర్ కళాశాలలో ఎంపీసీ విభాగంలో ద్వితీయ సంవత్సరం చదివాడు. అభినయ్ తల్లిదండ్రులు మెడికల్ షాప్ వ్యాపారం చేసుకుంటూ తన కుమారుడిని ఉన్నత చదువులను చదివించడంతో అభినయ్ ప్రణాళికబద్ధంగా చదివి ఎంపీసీ విభాగంలో 972 మార్కులను సాధించి ఉత్తమ ప్రతిభను కనబరిచారు.
సివిల్స్ లో రాణిస్తా
కష్టపడి చదివి సివిల్స్ లో రాణించేందుకు కృషి చేస్తానని అభినయ్ తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. తల్లిదండ్రుల ఆశాలకు అనుగుణంగా నడుచుకొని అనుకున్న లక్ష్యాన్ని సాధించేందుకు కృషి చేస్తా. భవిష్యత్తులో సివిల్స్ లో రాణించి పేదలకు తన వంతు సాయం చేస్తాను.

## నేత్ర పరవంగా బీర్కూర్లో రథోత్సవం తరలివచ్చిన భక్తజనం.



అక్షర విజేత కామారెడ్డి బ్యూరో
హనుమాన్ జయంతి పురస్కరించుకొని మూడు రోజులపాటు మండల కేంద్రమైన బీర్కూరులో వేడుకలు అంగరంగ వైభవంగా జరుగుతుంటాయి. మూడు రోజులపాటు గ్రామంలో ఆధ్యాత్మిక శోభ కనిపిస్తుంది. బుధవారం రాత్రి నేత్ర పరంగా రథోత్సవం నిర్వహించారు. గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఈ హనుమాన్ జయంతి వేడుకలు కొనసాగుతుంటాయి. ఈ సందర్భంగా మూడు రోజులపాటు జాతర కొనసాగుతుంది. ఈ వేడుకలను తిలకించడానికి చుట్టుపక్కల గ్రామాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తల్లి రావడంతో బీర్కూర్ భక్తులతో కితకితలు ఆడుతుంది. గజ్జలమ్మ ఆలయం నుంచి విద్యుత్ దీపాలతో అలంకరించిన రథం ఊరేగింపుగా హనుమాన్ మందిర్ వరకు తీసుకువచ్చి ఇక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించి మళ్లీ గజ్జలమ్మ ఆలయం వద్దకు వెళ్లి అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించి రథం ఉన్నచోట ఏర్పాటు చేస్తారు. ఈ రథోత్సవానికి భక్తులు టెంకాయలు కొట్టి తమ మొక్కులు తీర్చుకుంటారు.



అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
SUBSCRIBE ENABLE NOTIFICATION
విజేత
గురువారం ఏప్రిల్ 25,2024
హైదరాబాద్

## సురేష్ షెట్కర్ నామినేషన్ కు తరలి వెళ్లిన పేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు.



అక్షర విజేత,పెద్ద శంకరంపేట్:
జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా సురేష్ కుమార్ షట్కర్ సంగారెడ్డి లోని కలెక్టరేట్ ఆఫీసులో బుధవారం నాడు నామినేషన్ దాఖలు చేశారు. పెద్ద శంకరంపేట మండలం నుండి పలు వాహనాలలో భారీగా నాయకులు కార్యకర్తలు బయలుదేరి వెళ్లారు. సురేష్ షెట్కార్ ఎంపిని చేసి భారీ మెజారిటీతో గెలిపిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పేట మండల అధ్యక్షుడు రాయిని మధు పేట అధ్యక్షుడు గంగారెడ్డి ,నారా గౌడ్ ఆర్ ఎన్ సంతోష్ కుమార్ ,గుల్గారి జనార్ధన్ దాచే సంగమేశ్వర్, రాజేందర్ గౌడ్, అలుగుల సత్యనారాయణ ,పెరుమాండ్ల గౌడ్, శ్రీనివాస్, వేణుగోపాల్ గౌడ్, సుభాష్ గౌడ్, నరసింహ చారి, దేవేందర్ , వసీం, హరికిషన్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలి వెళ్లారు.

## పార్లమెంటు ఎన్నికలు ప్రచారంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి

అక్షర విజేత, పెద్ద శంకరంపేట్:
పెద్ద శంకరంపేట మండల పరిధిలోని భుజరంపల్లి, టింకటి గ్రామంలో పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ప్రచారాన్ని నిర్వహించి బి ఆర్ ఎస్ అభ్యర్థి గాలి అనిల్ కుమార్ ను కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి అన్నారు.
మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ.బిజెపి పార్టీ అభ్యర్థి 10 సంవత్సరాలు ఎంపీగా చేసి ఎవరికీ చేసింది ఏం లేదని ఇప్పుడు గెలిచిన ఎవరికీ ఏం చేయాడు అని ఆయన ఆస్తులు కాపాడుకోవడానికి మాత్రమే ఆయన పోటీ చేస్తున్నాడని తెలిపారు.
ఈ బిజెపి పార్టీకి నాయకుడే లేడు అని ఇప్పుడున్న ఈ ఇద్దరు నాయకులు ఇప్పుడు ఏ పార్టీలో ఉంటారో ఎవరికి తెలియదని కార్యకర్తలకు ఆపదవస్తే ఎవరి దగ్గరికి వెళ్లాలి తెలియని స్థితిలో భారతీయ జనతా పార్టీ ఉంది అని తెలిపారు. బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలకుఏ ఆపద వచ్చిన ఎల్లవేళలా అందుబాటులో ఉంటాను అని తెలిపారు.పేట మండలానికి కాలేశ్వరం ద్వారా ప్యాకేజీ నెంబర్ 19 లో మండలానికి సాగునీరు రావడానికి మేము ల్యాండ్ యాక్టివేషన్ చేసామని ఇప్పుడు వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం దాన్ని నిలిపివేసిందని తెలిపారు.



అలాగే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న సురేష్ షత్కర్ శంకరంపేట మండలానికి ఎంపీగా ఉన్నప్పుడు ఏమి కూడా చేయలేదు అని ఏ ఊరికి కూడా రాలేదు అని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి విజయరామరాజు, ఎంపీపీ జగం శ్రీనివాస్, నాయకులు అంజయ్య, సాయిలు,మాజీ వార్డ్ మెంబర్లు కాశీరాం, సంగమేశ్వర్, దుర్గయ్య, మానెమ్మ, జాన్, రవి, రాములు, సాయిలు స్వామి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## బాన్సువాడ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జీ ఏనుగు రవీందర్ రెడ్డి పిలుపు మేరకు సంగారెడ్డి బయలుదేరిన నస్రుల్లాబాద్ మండల్ నాయకులు



అక్షర విజేత కామారెడ్డి బ్యూరో
జహీరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి సురేష్ షెట్కర్ నామినేషన్ సందర్భంగా నసురుల్లాబాద్ మండలం నుంచి సంగారెడ్డిలో జరగబోయే నామినేషన్ కార్యక్రమానికి వెళుతున్న నస్రుల్లాబాద్ మండల నాయకులు మండల అధ్యక్షులు నందు పటేల్ , ఎక్స్ జెడ్పిటిసి కిషోర్ యాదవ్ సొసైటీ చైర్మన్ శ్రీనివాస్ యాదవ్ , మండల జనరల్ సెక్రెటరీ శివ ప్రసాద్ . సీనియర్ నాయకులు సాయ గౌడ్ . మాజీ సర్పంచ్ నారా గౌడ్ .చింటూ సుభాష్ మరియు బాన్సువాడ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జ్ బోయిడి లక్ష్మణ్ ముదిరాజ్ ఇతర నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున బయలుదేరారు

## గౌరవరంలో ఘనంగా రథోత్సవం కార్యక్రమం



గౌరారం లో హనుమాన్ జయంతి సందర్భంగా ప్రతి ఏటా రథోత్సవం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. సందర్భంగా రాత్రి వేళలో సంస్కృతిక కార్యక్రమాలు మరియు ఆంజనేయ స్వామి ప్రవచనాలు తిలకిస్తూ ఘనంగా రథోత్సవం నిర్వహించారు అనంతరం బుధవారం నేడు కుస్తీ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆఖరి కుస్తీ 3000 ఒక 100 గెలిచిన మల్లయోధుడికి గ్రామ పెద్దలు హనుమంతరావు పటేల్ అందజేశారు. కుస్తీ పోటీలను ప్రజలు ఆసక్తిగా తిలకించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ అనసూయ శంకర్ గ్రామ కమిటీ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ నేషనల్ అవార్డు అందుకున్న బీఎస్పీ మండల అధ్యక్షుడు పవన్ కుమార్

అక్షర విజేత సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:
బీఎస్పీ హత్నూర మండల అధ్యక్షుడు పవన్ కుమార్ కు భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నేషనల్ అవార్డు వరించింది. హైదరాబాదులోని డాక్టర్ దేవులపల్లి రాంజీరావు కళామందిరం స్ఫూర్తి సర్వీసెస్ సొసైటీ ఇండియన్ ఎన్జీవో సంస్థ ఆధ్వర్యంలో డాక్టర్ ఆకుల రమేష్ చేతుల మీదుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నేషనల్ అవార్డు పవన్ కుమార్ కు అందజేయడం జరిగింది. ఈ అవార్డు అందుకున్నందుకు స్ఫూర్తి సర్వీసెస్ సొసైటీ సమస్త అధ్యక్షునికి కుల రమేష్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## గూడూర్ లో శ్రీ గురు పీఠంలో వైభవ దత్తాత్రేయ సాయిబాబా విగ్రహ ప్రతిష్ట!
## హాజరైన బర్ధిపూర్ ఫిఠాధిపతి!!
## హైకోర్టు న్యాయవాది జి ,శివకుమార్ గౌడ్!!!





అక్షర విజేత ,శివంపేట.
శివ్వంపేట మండల కేంద్రంలోని గూడూరు గ్రామంలో ప్రసాద్ ట్రస్ట్ చైర్మన్, శ్రీ భగలాముఖి ట్రస్ట్ సభ్యులు శ్రీ గురు పీఠం ట్రస్టు చైర్మన్ ప్రముఖ హైకోర్టు న్యాయవాది జిన్నారం పెద్దగౌని శివకుమార్ గౌడ్ రమాదేవి దంపతుల ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన శ్రీగురుపీఠం బాలాలయంలో నిత్యం సాయినాథుని ఏకవచన ప్రవచనం, హారతిని ప్రతినిత్యం కొనసాగిస్తున్నారు. శ్రీగురుపీఠం ఫౌండర్ చైర్మన్ శివకుమార్ గౌడ్ తనకున్న భక్తి భావాలతో శ్రీగురుపీఠం మేనేజింగ్ ట్రస్టీ, శాస్త్రుల వెంకటేశ్వర శర్మ సహాయ సహకారాలతో ఈ ప్రాంతాన్ని వేదానికి పుట్టినిల్లుగా మార్చాలని ఉద్దేశంతో మరో అరుదైన ఆధ్యాత్మిక కేంద్ర నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. అందులో భాగంగా బుధవారం ఉదయం గూడూరు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయం నుండి సాయినాథుని భక్తులు సాయి బాబా, దత్తత్రేయ దేవత విగ్రహాలను భక్తిశ్రద్ధలతో గ్రామ పురవీధుల నుండి ఊరేగింపుగా భక్తిశ్రద్ధలతో, శ్రీసాయినాథుని సంకీర్తనలతో, భక్తుల కోలాహలం మధ్యన విగ్రహాలను శ్రీగురుపీఠంకు ర్యాలీగా తీసుకొని రావడం జరిగింది. అనంతరం శ్రీగురుపీఠంలో వేద పండితులు, బగలాముఖి పూజారి సంతోష్ కుమార్ శర్మ శాస్త్రుల పురుషోత్తమ శర్మ దేవదత్తుశర్మ పలువురు పండితులు పర్యవేక్షణలో దత్తాత్రేయ స్వామి, సాయిబాబా దేవత విగ్రహాలకు ప్రాణప్రతిష్ట పూజాధి కతృవులను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దత్తగిరి పీఠాధిపతి శ్రీ అవధూత మహారాజ్, శ్రీ గురు పీఠం వ్యవస్థాపక చైర్మన్ శివ కుమార్ గౌడ్ రమాదేవి దంపతులు, ట్రస్ట్ సభ్యులు మోహన్ రావుల ఆధ్వర్యంలో శ్రీసాయి దర్బార్ నాగారం వారి భక్త బృందం ఆలపించిన భక్తి గేయాల మధ్య శ్రీ దత్తాత్రేస్వామి, శ్రీ షిరిడి సాయిబాబా విగ్రహాల ప్రతిష్ట జరిగింది. అంతకుముందు రుద్రాభిషేకం, దత్తాత్రేయ అష్టోత్తర గురుపాదుకా స్తోత్రం, పూజా కార్యక్రమం తర్వాత శ్రీ దత్తాత్రేయ మహా స్వామి అలాగే శ్రీ షిరిడి సాయిబాబా మూల మంత్రాలతో త్రిమూర్తుల అవతారమైన జ్ఞానప్రదాత దత్తాత్రేయ స్వామి రుద్రహోమం వేద పండితులు వైభవంగా పూజాది కతృవులను చేపట్టారు. అనంతరం బర్దిపూర్ పీఠాధిపతి గురు ప్రవచనాలు బోధించారు, అవి భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. గురుపీఠం ఫౌండర్ చైర్మన్ జిన్నారం పెద్ద గౌని శివకుమార్ గౌడ్ మాట్లాడుతూ ఈ ప్రాంతంలో ప్రతినిత్యం సాయి సంకీర్తనలతో పాటు ప్రతి మనిషిలో ఆధ్యాత్మిక భావన కలిగే విధంగా, ప్రతి ఒక్కరూ ధర్మమార్గంలో నడిచే విధంగా హిందూ సనాతన ధర్మాన్ని అనుసారించి ఈ ప్రాంతానికి వేదశక్తి కేంద్రంగా తీర్చిదిద్దామన్నారు. అంతకుముందు నగరంలోని నాగారం సాయిబాబా ట్రస్ట్ సభ్యుల సాయినామ సంకీర్తనలు భక్తులను అలరిస్తూ ఆధ్యాత్మిక భావన ఉట్టిపడే విధంగా ఆలోచనలు రేకెత్తే విధంగా పాటలు పాడారు. ఈ కార్యక్రమంలో గూడూరు సర్పంచ్ స్వరాజ్యలక్ష్మి శ్రీనివాస్ గౌడ్, శ్రీగురుపీఠం ట్రస్ట్ సభ్యులు సూర్యంకుమార్ గౌడ్, మోహన్ రావు రాజ్యం బిక్షపతి యాదవ్, హనుమంత్ గుప్తా కొండల్ పోచగౌడ్ కొత్తపేట యాదగౌడ్ సుదర్శన్ గౌడ్, మంతూరి రమేష్ గౌడ్ బాసంపల్లి శ్రీనివాస్ గౌడ్ కొడకంచి శ్రీనివాస్ గౌడ్ కొత్తగొల్ల యాదయ్య యాదవ్, బోయిని యాదగిరి యాదవ్, విశ్వశ్రీ లాచాంబర్ లికిత శ్రీనివాస్ , చిన్న కొంతాన్ పల్లి సత్యనారాయణ గౌడ్, మైసయ్య యాదవ్ నాగారం సాయిబాబా ట్రస్ట్ సభ్యులు, గ్రామస్తులు, ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఛాలెంజ్ గా కేసులను సేదిస్తున్న టౌన్ ఎస్ఐ సంధ్య...
## శభాష్ అంటూ ప్రజల ఉన్నతాధికారుల మన్ననలు పొందుతున్న ఎస్సై సంధ్య

అక్షర విజేత, మధిర
గంజాయి అక్రమ రవాణాపై టౌన్ ఎస్ఐ సంధ్య ఉక్కు పాదం మోపారు.గంజాయి అక్రమ రవాణా అరికట్టేందుకు టౌన్ ఎస్ఐ సంధ్య చేసిన కృషికి సిఐ మధు అభినందనలు తెలియజేశారు.
గత కొంతకాలంగా ఆంధ్ర ప్రాంతం నుండి మధిరకు అక్రమంగా గంజాయి ను తరలిస్తున్న విషయాన్ని ఛాలెంజ్గా తీసుకొని గంజాయి స్మగ్లర్లను చాకచక్యంగా పట్టణ ఎస్సై సంధ్య అదుపులో తీసుకున్నారు. గంజాయి అక్రమ రవాణాపై పోలీసుల ఉక్కు పాదానికి హర్షం వ్యక్తం చేస్తూ ఎస్ఐ సంధ్య కు మధిర ప్రజానీకం అభినందనలు తెలియజేస్తున్నారు.
యువతను సమాజాన్ని నాశనం చేసే మహమ్మారి గంజాయిను రవాణా చేసే వారిపై చట్టపరమైన కఠినమైన చర్యలు ఉంటాయి అని సిఐ మధుఅన్నారు. మధిరలో కొంతమంది యువత రోజురోజుకు గంజాయి మత్తుకు బానిసలై మత్తులో ఏం చేస్తున్నారో కూడా తెలియని పరిస్థితులు.. మధిరకు ఎక్కడ నుండి గంజాయి రవాణా అవుతుంది దీని వెనక ఎవరు ఉన్నారు అనే విషయాలపై పోలీసులు ప్రత్యేకమైన నిఘాలో భాగంగా ఆంధ్రా నుండి తెలంగాణకు గంజాయిని అక్రమంగా తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను టౌన్ ఎస్సై అదుపులో తీసుకొని వారి వద్దనుండి సుమారుగా 1 .380 కేజీల గంజాయిని విలువ సుమారుగా 27,600, ఒక పల్సర్ బైక్ స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించారు. అక్కడ గంజాయి ఇక్కడ గంజాయి అని చెప్పేవాళ్లే తప్ప ఇప్పటివరకు పూర్తి సమాచారం చెప్పిన ఎవరు కూడా పూర్తి సహకారం పోలీసు వారికి చేయలేదు.ఈ పరిస్థితుల్లో గంజాయి రవాణా అరికట్టేందుకు గంజాయి రహిత మధిరగా తీర్చిదిద్దే విధంగా తన వంతు కర్తవ్యం గా టౌన్ ఎస్ఐ సంధ్య సాహసించి అక్రమంగా రవాణా చేస్తున్న వారిని అదుపులో తీసుకొని చట్టపరమైన తీసుకుంటున్నారు. ఇలానే అనేక విషయాలు తన యొక్క ధైర్య సాహసాల ప్రదర్శిస్తూ అవగాహన కొరకు బహిరంగ ప్రదేశాల్లో మద్యపానం,



డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులను నమోదు చేస్తూ ప్రమాదాల తీవ్రతను తగ్గించేందుకు కృషి చేస్తున్న ఎస్ఐ ను సీఐ మధు అభినందించారు. వీరితో పాటుగా మధిర పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ ప్రత్యేకమైన అభినందనలు టౌన్ ఎస్ఐ సంధ్యాకు తెలియజేస్తున్నారు. ఇదేవిధంగా తన యొక్క కర్తవ్యాన్ని కొనసాగిస్తూ భవిష్యత్తులో ఉన్నతమైన స్థానాలకు చేరుకోవాలని శ్రేయోభిలాషులు ఆకాంక్షిస్తున్నారు.